తెలంగాణా వార్తలు

క్షమ మహాజనుల కొక విజ్ఞప్తి

కమ్మ విద్యార్థి వసతిగృహ నిర్మాణము

౧౬—౧౧—౧౯౩౬

నిజాము రాష్ట్ర కమ్మ మహాశయులారా! నేటికి మనభాగ్యవశమున శుభపర్వదినము సంపాదించుకొనగలిగితిమి. ధాతనామసం॥ నిజశ్రావణ శుద్ధ మంగళవారము రోజున కమ్మ విద్యార్థి వసతిగృహ నిర్మాణము కొరకు శ్రీ కోకపథ మానుకొండ వెంకటబుచ్చయ్యచౌదరిగారి యింటిలో ఏర్పాటుచేయబడిన సభలో శ్రీ కొమ్మినేని కోటయ్యచౌదరి, కాసిక్లి శంకరయ్యచౌదరి, నిప్పర్ల వెంకటప్పయ్యచౌదరి, మానుకొండ వెంకటబుచ్చయ్యచౌదరి, తాతా సీతారామయ్యచౌదరి, కాకమాని రాఘవయ్యచౌదరి, సుంకిరెడ్డిపల్లి హనుమయ్యచౌదరి, చావా వెంకటకోటయ్యచౌదరి మొదలగు అనేక సుప్రసిద్ధ ప్రముఖులచేత నిర్ణయింపబడి తత్సభయందు అప్పుడే కొన్ని వేలరూప్యముల విరాళము లొసంగుటచే వాగ్దానముగావింపబడినది. మనము నేటివరకుచేయు పండుగలన్నియు యిట్టిమహత్తర కార్యముల ఆరంభములే యనదగును. అయినను మనమిప్పుడు యీ జాతీయ భవననిర్మాణము మనమందరము సమిష్టిచేత పూర్తిగావించినప్పుడే ఆనందముగ చేసికొని సంతోషించదగినకాలము. అటులగావించుటకు సోదరులారా! సంతోషముతో ధనత్యాగము చేయవలెను. కూపస్థమండూకములవలె నటించుచు కీటకములవలె నుండక విజ్ఞానదశయందుగల విధికమానవులము అట్టి మానవులలో ఒకరిదగు వీరరక్తమును జన్మభూమికై ధారవోసి స్వరాష్ట్రోద్ధరణ గావించుకొనిన పవిత్రక్షత్రియ వంశజులము. పల్నాటివీర చరిత్రను గండికోట కథ మొదలగు చరిత్రలు గాంచవలెను. వారి పవిత్రనామములు చిరస్థాయిగా నుండునట్లు సమీపించినది. కార్యరంగమున మెలగి నిజాము ప్రభువరేణ్యుని పరిపాలనలో మన బిడ్డల ఉన్నతదశను చూచి సంతోషించవలసినకాలమెప్పుడు చూపగలమని విశ్వసించుకొని విజయోత్సాహులై ఉదారభావముతో సహాయమొనర్పవలెనని స్థిరసంకల్పులుగావలెను. విద్యావిహీనులైన మన జాతి ఆశ్రయ ప్రోత్సాహములు లేకనింతపశువులవలె గన్పట్టుచుండ మనకన్నులారచూచి దీర్ఘనిద్ర జెందుచున్న మనయవివేకమునకు నొకింత పశ్చాత్తాపపడవలసియున్నది. కావున మనబాలురకు వాశ్రయమొసంగి బీదలకుధనసహాయమొసంగి విద్యోపార్జన గావించి తోటిజాతులతోపాటు నొకింత ఉన్నతగౌరవములు పొందుటకు వెనుకాడవలదని విన్నవించెద. సోదరులారా! మనపూర్వులసాహసాదిగుణములు మీయందునొకింత గలిగినేని వారల ప్రాణత్యాగములకు ఒదులుమనము ధనత్యాగము చేయవలయును. వీరపురుషునకు ప్రాణ, ధన, త్యాగములు రెండును సమానములే కావున నావిజ్ఞప్తి నాలకించి మనపూర్వుల ప్రతిభనిలుపుటకొరకైనా యీసత్కార్యసంస్థకు సంపూర్ణోదారభావములతో సహాయమొనరించి అట్టి సుదినము మనకొకపండుగరోజని సంతోషించి ఢంకాపై దెబ్బవేసి లోకమునకు చాటెదరని మనవిచేసుకొనుచున్నాను.

ఇట్లు
స్వసంఘ శ్రేయోభిలాషి
పొదిలిపల్లి వెంకటరామయ్య చౌదరి.

గోలకొండ కవుల సంచిక

చందాదారులకు	వెల రు.	౧-౦-౦
ఇతరులకు		౨-౦-౦

ఐదవ ఆంధ్రమహాజనసభ షాద్‌నగరం

విరాళములు

ఇదివరకటి సంచికలో మొత్తం రు ౧౯౫౫-౦-౦

శ్రీయుత భీమశేనరావు పటువారిగారు ౨౦ రూపాయలు విరాళములు నిచ్చిరి.

శ్రీయుత చింతలభీమప్పగారు రు౧౫ల విరాళములునిచ్చిరి.

శ్రీయుత సీమంతుల గుండప్పగారు రు౧౧ల విరాళములునిచ్చిరి.

శ్రీయుతులు రామచంద్రారెడ్డి దేశముఖ్ కులకచర్లగ్రామం, గుబ్బ క్రిష్ణయ్య, దండి గాంచెన్నప్పగార్లు వీరందరు ౧౦ రూపాయలవంతున విరాళములు నిచ్చిరి.

శ్రీయుత వార్లరంగయ్యగారు రు ౯ల విరాళములునిచ్చిరి.

శ్రీయుతులు చంద్రారెడ్డి,బుక్క బడేసాహెబుగార్లు రు౭ల వంతునవిరాళములునిచ్చిరి

శ్రీయుతులు శ్రీనివాసరావు, హనుమంతరెడ్డి పూరిమల్లయ్య, వుప్పలంచిపుల్లయ్య, పెద్దలచ్చన్న, కొన్నెబసప్ప, జోశివెంకయ్య, అమ్మారెడ్డి, వెంకమ్మపట్వారి, దాసరిరామయ్య, దాసరిమల్లయ్య, గాలిచంద్రయ్య, తూప్పుచన్మల్లప్ప, యిమ్మడిక్రిష్టయ్య, గుబ్బనారాయణ కొసనం లక్ష్మయ్య, పైలువాన్ సాహెబు, చిన్నచంద్రయ్య, నారాయణశాస్త్రి, మల్లేపల్లిసంగప్ప, చిట్లపల్లి సాయబన్న గార్లు రు ౫లవంతున విరాళములు నిచ్చిరి

శ్రీయుతులు యిమ్మడినారాయణ, యిమ్మడి చంద్రయ్య, యిమ్మడిలోకయ్య, జనుగుర్తి నారాయణ, అల్లాపురం మద్దప్పగార్లు రు ౪ల వంతున విరాళములు నిచ్చిరి

శ్రీయుతులు రోకళ్లపుల్లయ్య, మాసుల్ దార్, మల్లేపల్లిబుచ్చప్ప బోరంపాడుమల్లప్ప, కటికబడేసాహెబు ఉప్పరిలచ్చన్నగార్లు రు ౩ లవంతున విరాళములునిచ్చిరి

శ్రీయుతులు రామారావుపట్వారి, మసుపటిబుచ్చయ్య, మంగిరిహనుమయ్య, సంగంగాడు అనంతరెడ్డి, యర్రంలక్ష్మయ్య, భోగం వెంకట్రామయ్య, బుచిరెడ్డి, భీమరెడ్డి, మాచిరెడ్డి, మహబూబ్ సాహెబు, రెడ్డి మొద్దులు, కొసనం సంజయ్య కొసనం వెంకప్ప, కుసుమమల్లెచన్నయ్య, సర్వారెడ్డి, తిరుపంపల్లియిమామ్ సాహెబు, నీలిశివప్ప, హకీంనిరప్ప, దాసరి రాములు, దాసరివెంకయ్య, కోడెంసింగప్ప అవుసులరామయ్య, ఉప్పరిమొగలప్ప గుమ్మడాలశాయన్న, ఈడిగలచ్చయ్య, ఈడిగదస్తప్ప, కోతిగిరాయప్ప, గురునాధరెడ్డి, రావ లింగప్ప గార్లు రు ౨ల వంతున విరాళములునిచ్చిరి

శ్రీయుతులు వడ్లపాపయ్య, వడుపతిబుచ్చయ్య చిప్పలింగయ్య, సాలెరామయ్య, జోశిరమణయ్య, జోశిటిమ్మయ్య, మఠం నాగయ్య, సిరటిపజప్ప, బోగంకిష్టయ్య, కోట్లనాగయ్య, వడ్లచంద్రయ్య, లంబడిగోవిందు,లంబడి కొలెనాయక్ పకీరుమఠం యల్లారెడ్డి, గడిగెరామలింగం, మంగలిబసగాడు, అవుగులక్రిష్టయ్య, కుమ్మరిశంకరప్ప మాగిపంపల్లిరప్ప, బాలయ్య, బోయిన్ల భవాని,కంచరనాగప్ప, మడుగుమల్లప్ప, చాకలివెంకప్ప, చాకలివెంకడు, చాకలియెల్లప్ప, ముక్కుసాప్ప, మాలిమిసేగాడు, కలాలిజంబులుగాడు, ఈడిగిరామన్న, ఉప్పరిబసప్ప జనులిచన్నయ్య,ఉప్పరిసంజన్న, చిట్టిబోయినరామయ్య, బోయినిబుగ్గప్ప ఈడిగిబుగ్గన్న, ఈడిగిఅంతప్పగార్లుఒక్కొక్కరూపాయివంతున విరాళములనిచ్చిరి.

మొత్తము రూ. ౨౩౬౦-౦-౦లు

శ్రీయుత తిమ్మారెడ్డి దేశముఖ్ యిరపనియ్యం.

శ్రీయుతులు అంగడిసిద్దప్ప, మన్గిబసప్ప

ఐదవ ఆంధ్రమహాసభ షాద్‌నగరం

వాలంటీరులు కావలెను

మహబూబునగరంజిల్లా ఆంధ్రయువకులకువిజ్ఞప్తి

ధాతసం॥ మార్గశిరశు॥ ౨-౩-౪లకు సరియగు ౧౧-౧౨-౧౩-౧౯౩౬ జుమాడా తేదులలో జరుగనున్న ఐదవ ఆంధ్రమహాసభా సమావేశమునకుగాను ౨౦౦ రెండువందల స్వచ్ఛంద సేవకులు కావలెను దేశసేవాసక్తులగు యువకుల కిదిమంచి తరుణము మనజిల్లాలో అక్కడక్కడ వివిధసంస్థలుగలవు ఆసంస్థలపక్షమున నేమి, స్వయముగానేమి స్వచ్ఛందసేవకులుగా పనిచేయు మహోద్దేశ్యముగలవారు, తమ యుద్దేశ్యమును, ఈక్రింది వివరములతో ఆజానుకొల అఖరులోగా మాకార్యాలయమునకు తెలుపప్రార్థితులు

౧ పేరు, ౨ తండ్రిపేరు, ౩ వయస్సు, ౪. వృత్తి, ౫. విలాసము.

ఆహ్వానసంఘకార్యాలయం షాద్‌నగరం ౧౬—౧—౧౯౩౬ } విధేయుడు బూర్గుల వెంకటేశ్వరరావు కార్యదర్శి.

మారసిద్దప్ప, వుడికశిద్దప్పగార్లు ఒక్కొక్కరు పావుపల్లాబియ్యము వాగ్దానముచేసిరి

శ్రీయుత బిల్లికంటి చినహనుమయ్య దోమ గ్రామంగాను ౨/౩ పల్లావంతుబియ్యము వాగ్దానముచేసిరి

వాగ్దానము చేయబడినబియ్యము సుమారు ౨౫లు యింకులో చేరలేదు

ఆహ్వాన సంఘపక్షమున శ్రీయుతులు బి వెంకటరెడ్డి వకీలు, కార్యదర్శిగారున్నూ శ్రీయుతులు నారాయణశాస్త్రిగారు ఆంధ్ర స్థాయిసంఘ ప్రచారకులు వెంకటేశ్వరరావుగారు, కులకచర్ల, బండమీదిపల్లి-చెర్లగ్రామం, పాలెపల్లిగ్రామం దోమ మొదలగు గ్రామములయందు సంచారమొనర్చి మహాసభనిమిత్తం వాగ్దానములుగైకొనిరి వీరిది గావాగ్దానముల నొసర్చినదాతలకు కృతజ్ఞులము

మహాసభా సమావేశమునకు స్వల్పవధి యెచ్చుగాలేదు పనుల ప్రారంభించవలసి యున్నది. గాన జిల్లాయందంతటను విరాళములనిమిత్తము సంచారము చేయుచున్న ప్రముఖులు వాగ్దానములను వసూలుకు వెంటనే ప్రారంభించ ప్రార్థితులు. మరియు, తమతమ కృషిఫలితములను మాకార్యాలయమునకు తెలుపప్రార్థితులు

౧౬—౧—౪౬ షాద్‌నగరం } ఇట్లు కార్యదర్శి

సహారా ఎక్‌స్ట్రా

SAHARA GUARANTEED BLADE

శుభ్రమైన నున్నని క్షౌరముల కొరకు సహారా ఎక్‌స్ట్రా బ్లేడును వాడుడు.

౫ బ్లేడ్లు గల పాకెట్ వెల 4 అణాలు

పోస్టుబాక్సు నెం. 154 బొంబాయి

ఇంకొక చట్టము

భూమిలో మొన్నటి గల్లంతుకు కారణము

ఇటీవలనే గంధారి తాలూకాధికారియగు శ్రీయుత కిషన్ రావుగారు బి ఎ, గంధారి దివి జన్ను కు సంబంధించిన అభియోగములతో సహా పరిశీలనీకరించిరి ఇచటభూములు మిక్కిలి భాగము రాతివిగను, అడవిగనుండును ఇటీవల ఈగ్రామమునను, చుట్టుప్రక్కల గ్రామములలోను భూమిలో జరిగిన గల్లంతు ఎల్లరకు విదితమే దీనికికారణము చుట్టుప్రక్కల గ్రామములలో గంధకము మొదలగు ఖనులు గలవనియు ఆఖనులు భూమిలోపలుచుండుటచే అగ్నిపుట్టి యుండుననియు తెలియుచున్నది.

శాఖపురము వార్తలు

[స్వకీయ విలేఖరి] ౫—౧—౪౬

ఈగ్రామము మహబూబునగర్ తాలూకాలో చేరినది. గ్రామములో బాటలు పరిశుభ్రముగలేవు బావులు,బాటలు మరమ్మతు కావలెను. మహబూబునగర్ నుంచి రైల్వేమోటర్ బస్సు నడుచుచున్నది గ్రామములో సర్కారివారిపాఠశాలయున్నది వర్షములు యింకా కావలెనని రైతులుకోరుచున్నారు— ధాన్యములు ప్రియము అయియున్నవి— రెండు వెల్లకీడట రూపాయకు రాశేర్లబియ్యము యిచ్చుచుండిరి— ఇప్పుడు ౭ శేర్లు యిచ్చుచున్నారు—

పన్నవాడ వార్తలు

[స్వకీయ విలేఖరి] ౧౪—౧—౪౬ ఫ—

ఈగ్రామము మహబూబునగర్ తాలూకాలో చేరినది— జనసంఖ్య సుమారు ౧౫౦౦ బాటలు పరిశుభ్రము గలేవు—మంచినీళ్ల బావులు గ్రామములోలేవు— పోలీసు నాకాబందీలేకలదు— ఒక లోకలుఫండు పాఠశాలగలదు, సుమారు ౪౦ పిల్లలు విద్యనేర్చుచున్నారు— ఈగ్రామములో బీదలుఎక్కువ ధాన్యము ప్రియము అయియున్నవి— పువాసచేనులు సుమారుగపండియున్నవి— వానలు కావలెనని రైతులు అనుకొనుచున్నారు— మహబూబునగర్ నుంచి మోటర్ బస్సు నడుచుచున్నవి—

" ఉచితము "

1. కుటుంబసంరక్షణి వెల రూ1_0-0
త్రిదోషహరములగు మూడు దివ్యౌషధ (రాజములు ప్రతియింట వుండతగినవి)
2. మహాభృంగామలకతైలం 1 0 0
నేత్ర శిరోవ్యాధులకు
3. మాదీఫలరసాయనము 1-0:0
సర్వపైత్య వికారములు హరించును
4. రత్నపురుషలేహ్యము 1-0-0
"బాల్ ఖాయా ఫేటాదుర్స్తు"
5. శివామృతము 1.0-0
ఇదిశుక్లనష్టము నరములదుర్బలత్వమును బోగొట్టును.

" జాతకము "

పుట్టిన తేది గంటలు లేక గడియలు పంపినయెడల ద్వాదశభావములతోసహా జాతకము వ్రాసిపంపబడును ౫ సం॥ ఫలములతో జాతకము రూ ౫ లకు వ్రాయించుకొన్న వారికి పై ౫ మందులలో నొకటి యుచితము. పై మదహరింపబడిన ౫ మందు లొకేసారి కొను వారికి ఒక్క సంవత్సరము జాతకము మాస ము వారిగా నుచితముగా వ్రాసిపంపబడును.

అడ్రసు——

6404, పండితాశ్రమము సికింద్రాబాదు.

౧౩౪౬ ఫ మొదటియంచనా

ఆదాయము

ఆదాయము ౯౮౯ లక్షల ౫౮ వేలు.
వ్యయము ౯౯౩ లక్షల ౩౯ వేలు
మిగులు ౨౭ లక్షల ౪౯ వేలు.

అనగా ఈసారి ౧౩౪౬ ఫ బడ్జెటులెక్కకంటె ౧౩ లక్షల ౮౯ వేలు అధికముగ రావచ్చునని తలచబడుచున్నది ఇందుచూపించబడిన నిలవలో కరువునిధిలో చేర్చబడిన ౧౫ లక్షలును ఋణపరిష్కారనిధిలో చేర్చబడిన ౧౯ లక్షల ౮౮ వేలును చేరియుండలేదు.

సుంకములో ౧౩౪౬ ఫ లోని సుంకపు ఆదాయము [౧౦౫ లక్షలు]కంటె ౩ లక్షల ౮౫ వేలుతగ్గునని ఇపుడంచనా వేయుచున్నను ౮ లక్షల ౩౫ వేలు హెచ్చుటకు సంకోచముండదని హైదరిగారనుచున్నారు.

టప్పాఖానాలో ౧ లక్ష ౧౯ వేలు ఆదాయము హెచ్చుననియు నగరవిద్యుచ్ఛాఖవలన వర్ధిల్లెందపాయ్యేదిపోను ౨ లక్షల ౯౭ వేలు ఆదాయము తేలుననియు, ఇందులో ౧ లక్ష ౯౭ వేలు సాధారణాదాయములోకి చేర్చబడుననియు, జిల్లాలలో విద్యుచ్ఛాఖవల్లవచ్చు ౧౯ వేలు నష్టము పూర్తిగాను ౧ లక్ష ౮౯ వేలు లాభము తేలుననియు అంచనా వేయబడినది.

౧ తేదీజనవరి ౧౩౪౮ ఫ నుండి మోటారుబండ్ల శాసనము క్రొత్తది అమలుకు వచ్చును, దానిచే మోటర్లరిజిస్ట్రేషను, లైసెన్సుఫీజీల ద్వారా మొదటిఏడు ఖర్చులుపోను ౨ లక్షల ౮౦ వేలుఆదాయము తేలును. ఈ ద్రవ్యము రోడ్లనిర్మాణమునకై వ్యయము చేయబడును.

వ్యయము

విమానవ్యాప్తికై ౭ లక్షలు, బ్రాడ్ కాస్టింగుకై ౫ లక్షలు వరమాన త్రైవార్షిక కాలములో ఖర్చుకై ప్రత్యేకించబడినవి. ౧౩౪౬ ఫ, లో ౨ లక్షలు విమానవ్యాప్తికై మొదట చేయవలసియుండు వ్యయములకై అనుకొనబడెను హైదరాబాదులో విమానములపై సెక్కుటావు అభిరుచిపుట్టుటకై ఏర్పడిన "సివిల్ అవియేషన్ క్లబ్బుకు ప్రభుత్వమువారు చాల ద్రవ్యసహాయము చేయుచున్నారు. ఈశాఖపై వ్యయమునుగూర్చి వ్రాయుచు హైదరిగారు, నిజాం రాష్ట్రము వంటి దీర్ఘవిశాల దేశమునకు ఒక సాధనము లభించుటయేగాక విమానములను నడిపించుటకు నేర్చుకొనదలచువారికి మంచిశిక్షణము లభించు మన్నదనుచున్నారు. వ్యాపారార్థము రైల్వేశాఖక్రింద విమానశాఖనొకదానిని ఏర్పరచుటకును ప్రయత్నములు చేయబడుచున్నవి.

హైదరాబాదులో ఇపుడుండు బ్రాడ్ కాస్టింగు స్టేషను తీసివేసి ఇంతకంటె గొప్పదానిని పెట్టదలచినారు తర్వాత త్వరలో ఔరంగాబాదులోను ఇతరజిల్లా ప్రధానపట్టణములలోను మంచి బ్రాడ్ కాస్టింగు స్టేషనులనేర్పరచెదరు వీటిఉద్దేశ్యము గ్రామజనులకు వారల సొంత మాతృభాషలద్వారా విద్యనేర్పుట, క్రొత్తవిషయములను తెలియజెప్పుట, వినోదము

సాధారణ పరిపాలనక్రింద క్రొత్తగా స్థాపించబడిన రాజ్యాంగవిషయ శాఖకై ఖర్చు చేయ్యబడుచున్నది. ఈసందర్భములో హైదరిగారు హైదరాబాదుసంస్థానము ఫెడరేషనులో చేరుటకే అంగీకరించినచో ఈసంస్థానము అధిక బలమును చెందుటకు కాపాడుటకును సంస్థాన ప్రభుత్వముయొక్క పరిపాలనలో చీటికిమాటికి పైనుండి జోక్యము లేకుండ చేయుటకును ఈరాష్ట్రము స్వతంత్రమనిపించుకొనుటకు గాను సొంతసామ్యముల అధికారము మున్నగునవి పోషించ చూచుటకును ఎట్టిషరతులు అవసరమను విషయమై ఈక్రొత్తశాఖవారు ఆలోచించుట ముఖ్యము కావుట ఈక్రొత్తశాఖకై ఖర్చు చాల అవసరమైనదని విఘలముగ వ్రాసినారు

ఇక విద్యావిధాన సంస్కరణమునకై గూడ అగుఖర్చున్ను చేర్చబడినది విద్యాశాఖమామూలిఖర్చులో విద్యార్థి వేతనములకును సాహిత్య ప్రోత్సాహమునకును ౨/౩ లక్షలు ప్రత్యేకించబడినవి.

పెట్టుబడిక్రింద ఖర్చులకై మొత్తము ౯౮ లక్షల ౧౭ వేలు ఇవ్వబడుచున్నది. ౧౩౪౬ ఫ, లో ౭ లక్షల ౪౩ వేలుమాత్రమే, ఇందునీటిపారుదల సౌకర్యములను ఇపుడు జరుగుచున్నవాటిని పూర్తిచేయుటకై ౭ లక్షల ౧౭ వేలు.

ప్రభుత్వోద్యోగుల నివాసములకుగాను ౫ లక్షలు, ఉస్మానియా విశ్వవిద్యాపీఠపు ఉద్యోగులకై రెండులక్షలు.

రైల్వేలపై ౮౦ లక్షల ౮౭ వేలు అందులో ౩౫ లక్షలు ఔరంగాబాదు-బీడు-పర్లీలైను వేయుటకు ఈలైను వేసినచో బీడు అంతటికిని ఔరంగాబాదుజిల్లా పడమటిభాగమునకును రైలు ప్రయాణసౌకర్య మేర్పడుటయేగాక ఇపుడు హైదరాబాదునుండి గోదావరినదీ ప్రాంతమువరకుపోవు చిన్నలైనుకు సరిగా పెద్దలైనుఏర్పడినదగును. ౧౩౭ మైళ్లపొడవుగల ఈలైన్సు పూర్తియైన తర్వాత హైదరాబాదుకుమన్మాడుద్వారా ఉత్తరముతో సంబంధముండుటకు ఔరంగాబాదునుండి మన్మాడువరకు చిన్నలైనువేసిన చాలును.

రోడ్డుపై రైల్వే మోటారుబస్సులు నడిపించుశాఖకు ౭ లక్షలుఖర్చు. ఈత్రైవర్షిక కాలముయొక్క అంతమున ౩౯౩౮ మైళ్లపొడవున సర్కారి బస్సుసర్వీసు ఏర్పడినదగును, అప్పటికి బస్సులసంఖ్య ౨౩౫ కావచ్చును, మూలధనము మొత్తముఖర్చు ౫౦ లక్షలు కావచ్చును

ఇక నగదునిలువలలెక్క ౧౩౪౮ ఫ.౧౭ లక్షల ౧౮ వేల నిలువతో ప్రారంభమై పైజెప్పిన ౯౯ లక్షల ౧౭ వేల పెట్టుబడిఖర్చున్ను, ౯౮ లక్షల ౯౮ వేల వివిధశాఖల ఖర్చున్ను పోను ౧౫ లక్షల ౫౩ వేల నగదు నిలువతో ముగియును.

నిధులుపోయిన రెండు సంవత్సరములలో హెచ్చినవి. ఇంకను హెచ్చగలవు ౧౩౪౮ ఫ లో ఇవి ౧౦౪ కోట్లుండును. ఇందులో క్షామనిధి ౨ కోట్ల ౯౭౪ లక్షలుండును పారిశ్రామికనిధి ఒకకోటియగును. డిపాజిట్లు, సాధారణనిధి వరుసగా ౯౯౪ లక్ష ౯౯ లక్షల ౨౫ వేలుఅగును

ఋణపరిష్కారనిధి ౨ కోట్ల ౧౦౪ లక్షలు కావచ్చును దీనికిగాను ప్రభుత్వమువారు తీర్పవలసినఅప్పు ౭౪ కోట్లు కావచ్చును. ఈఅప్పు నీటిపారుదల ఏర్పాట్లుమున్నగు లాభకరములగు పనులకై చేయబడినది,

ఇపుడు మనరాష్ట్రములో ౧౨ ౨/౩ కోట్ల విలువగలనోట్లు చెలామణిలోనున్నవి. ఈనోట్ల నిధిలో ౮౦౮ లక్షలున్నది, ఇదిశాసననియమితమైనదానికంటె ౧౮ లక్షలుతక్కువ హాలీ నాణ్యపువిలువ తారుమారుకాకుండ చేయుటకై ఉంచిన నిధిలో ౩౫౯ లక్షలున్నవి వ్యాపారమునకై అవసరముగు హాలీనాణెములను అమ్ముటకు ప్రభుత్వమువారుచేసిన ఏర్పాట్లచే ఇదివరకు కంటె నాణ్యము అధికముగ వ్యాపించియున్నచోట్ల హాలీవ్యాపించినది.

ఇక క్రొత్తగా అవసరమని తలంచుచున్న పనులవిషయము ఉస్మానియా విద్యాపీఠమునకై రాబోవు నాలుగేండ్లవరకు సం॥నకి ౧౫ ల వంతున తప్పక ఇత్తురు, శాసనోల్లంఘనము, శాంతిభంగము జరుగకుండ కాపాడుట అవసరముగనుక జిల్లాలలో పోలీసులకు ఇండ్లుకట్టించుటకై సం॥నకి ౧౦ లక్షలు తప్పక ఇత్తుమని హైదరిగారు వ్రాసినారు ఇక హైదరాబాదు నగరము వివిధశాఖల కార్యదర్శి కార్యాలయములు చక్కగ ఏర్పరచుట అవసరమునుగుచు దానికై అవని పూర్తియగువరకు సం॥నకి ౭ లక్షలు ఇచ్చెదమనుచున్నారు. ఈఖర్చునంతయు కాతిరమువారే భరించుట తగదనితలచి, కొంతవరకు ప్రాతనిలువలనుండియు తెక్కనది అప్పును సరియైనకాలము చూచిచేసెదరు.

ఫెడరేషన్ క్రింద రిజర్వుబ్యాంకు నేర్పరచుటచే మనరాష్ట్రమునకు సొంతప్రభుత్వపుబ్యాంకు ఒకటిఉండుట అవసరమని సూచించుచు, అందులో కష్టములున్నను, అవిదాటవచ్చునని నమ్మెచు, హైదరిగారు తమబడ్జెటునోటును గతసంవత్సరమువలెనే రాష్ట్రము అభివృద్ధిచెందు గాకయనుఆశతో ముగించుచున్నారు.

* * *

ఫర్మాను

మ ఘ వ. నిజాంప్రభువుగారు ఈబడ్జెటును ఆమోదించుచు, హైదరిగారు లోటులేకుండ చేయుటయేగాక మిగులును చూపించినందుకు మెచ్చుకొనినారు

స్థానికవార్తలు

వీరఅభిమన్య తెలుగు(టాకీ)

ఏమిచెప్పినను భారత చరిత్రములకు సరిపోలు చరిత్రములుకానరావు వీరఅభిమన్యమును పద్మవ్యూహమును చూచితిని అతిగ్రాహ్యముగుపాటలు నేత్రానందభరితములగు సీనులు దుస్తులు వీరరసభరితములగు అభిమన్యుని నటనా సామర్థ్యములగాంచితిని రణరంగము అతిభయంకరముగా చూపబడెను యుద్ధరంగమిట్టిదియాయని ప్రతిభారతీయునకు తెల్లమగుచున్నది యుద్ధరంగమున అభిమన్యుని సాహస కృత్యములు ఎట్టిభీరువకైనను క్షాత్రముకలుగజేసి యుద్ధరంగమునకు గడంగ నిచ్ఛకలుగజేయును. అభిమన్యుడు కౌరవులుపన్నిన పద్మవ్యూహము భేదించునప్పుడు మోసమున సైంధవుడు చాటునుండి సౌభద్రుని దునిమినప్పుడు ఎట్టిపిరికివానికైన రోషముకల్గి రణరంగమునదూకి ఆసైంధవాధమునిబరిమార్ప సాహసముకలిగించును. ఇట్టితరి సుభద్రపాత్రధారియగు సురభి కమలాబాయిరొయొక్క ఆందోళనము, దుఃఖము, సంతోషము భీభత్స నటనాసమర్థ్యతలు ప్రతిమానవు నియుద్రేకము కల్గింపజేయుననుట గొప్పకాదు స్త్రీసమూహమునుకూడ వీరకన్యలుగను.వీరమాతలుగను మార్చగల్గును సౌభద్రునిశవము ఖీమ

సేనుడు సుభద్రకడకు తెచ్చినప్పుడు సుభద్రయొక్క దుఃఖము గాంచినప్పుడు చూచెడి వారిలో ఒక్కరును రాతిగుండెకలిగియుండ ముఖించకపోరు. వేయేల ఈఫిల్ముప్రఖ్యాతినామము పొందు యశస్సుగాంచుననుటకు సంశయము లేదు. చూచినవారికష్టము సంతోషించును.

ఇట్లు

పి. యస్. వేణుగోపాలస్వామి

నాటకాభిమాని

భారత చరిత్రములకు సరిపోలు చరిత్రములలో అన్నిటికంటె మందంజవేసినది "వీర అభిమన్య" తెలుగుటాకీయే. భూమికలందరు ఆంధ్రలోకమునకు చిరపరిచితులు కాకపోయినను వీరినటనాకౌశల్యము ఎల్లెడలవారిన్ప్రసిద్ధిగావించినది ఈటాకీనిచూచిన ప్రతివాగును మరియొకతడవుచూచినను తృప్తినొందజాలరు కథాభాగమంతయు మిక్కిలిక్లిష్టముగా చూపరులకు విసుగులేకుండ, యావత్కథను బహు నిపుణతతో అదర్శప్రాయముగా నుండునట్లుగ నించుట మొదటి విషయము. మాటమాటకు పద్యము లతో గుప్పివేసి చూపరులకు విసుగుకలుగజేసి ముఖ్యమగుచోట్ల పద్యములు, కీర్తనలు చాలాభాగము అంధ్రభాషలోమార్చినందున తదితర టాకీలలోవలె భాష తెలియక అసంతృప్తికలిగినవారుండరనుకుంటాను. శబ్దగ్రహణమందు మిక్కిలి తేటగా ముచ్చటాడినట్లు చాలాసులభముగా వినపించుననుటలో అతిశయోక్తి లేదు. యుద్ధరంగమునకుగాను ఫిల్మ్ వారు చేసిన కృషివర్ణనాతీతము,

ఛాయాగ్రహణములోకూడా ఎట్టిలోపము కనుపించదు ఇన్నిటికి శ్రీయుత వి డి.అమీన్ గారు డైరెక్టరుగానుండి ఆంధ్రదేశమున కొరతప్రాయముగా ఈఫిల్మునుతీయుటలో తమ సామర్థ్యమంతయు ధారాపోసెననుటలో అసత్యము లేదు

ఇట్టి అదర్శప్రాయమగు ఈఫిల్ము సికింద్రాబాదు మనోహర్ టాకీస్ లో ప్రదర్శించుటచే మరింతవన్నె తేకల్గినది. మొత్తముపై జనసమూహమును ఆకర్షిస్తున్నదనుటకు నేను స్వయముగా ప్రేక్షకులు అరగంటకాలములో హాలునిండిపోవుటచూచి యుంటిని కావున వినుతించు. చాలామంది టికెట్టులభించక నిరాశచెంది వెళ్లుటకూడా చూడతటస్థపడెను ఏదిఏటులున్నను ఈపురాణగాథనుగాంచి గర్వింపని ఆంధ్రుడుండడు.

గో॥ ప॥

ది ఆంధ్ర కెమికల్ వర్క్సు లిమిటెడ్,

సికింద్రాబాదు.

క్రింద సంతకములు చేసియున్న మేముసర్వజనులకును, పైకంపెనీయొక్క భాగస్థులకున్ను దెలియపరచుటేమనగ, మేము ౪వ అక్టోబరు ౧౯౩౬ మొదలుకొని పై నుదహరించిన కంపెని డైరెక్టర్లుగానుండుటకు క్షమాపణకోరుచుంటిమి.

గోపీకిషన్ ముర్లీధరు ప్రొప్రయిటరు
దివాన్ బహదూర్ రామగోపాల లక్ష్మీనారాయణ
తేజమల్ పూనమ్ చంద మునీమ్.

కెమ్సుస్ట్రీటు. సికింద్రాబాదు – దక్కన్.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు బొంబాయి,

యీసంవత్సరము బ్యాంకుయొక్క 1911-1936 సిల్వరుజూబిలీ జరుగును. 25 సంవత్సరములు అభివృద్ధికరముగు బ్యాంకింగు మ ఘ వ. నైజామురాష్ట్రములోని బ్రాంచీలు హైదరాబాదు, సికింద్రాబాదు, ఔరంగాబాదు, జాల్నా, సెలూ రాయచూరు, లాతూరు, వరంగల్

యితర బ్రాంచీలు.—ఆగ్రా, అహమదాబాదు, అమృతసర్, కలకత్తా, కాన్పూరు, కొచ్చిన్, కోయంబుత్తూరు, ఢిల్లీ, ఢక్కా, యెర్నాకులం, గోరఖపూరు, హాపూరు, హైదరాబాదు (సింధు) జామనగరు, కరాచి, లాహోరు, లక్నో, లాయల్ పూరు, మద్రాసు, ముజఫర్ నగర్, పోద్దూరు, రంగూన్, షోలాపూరు, సుక్కూరు, సర్ గోధా, సూరత్

యివిగాక దగ్గిరదగ్గిర 50 పట్టుఆఫీసులు, పేఆఫీసులు, యిండియా మొత్తముమీదనున్నవి. దక్షిణయిండియా సెంటరులలో 40 ఏజన్సీ యేర్పాట్లున్నవి. అన్నివిధముల బ్యాంకింగు పనులు జరుపబడును.

ఇ. థామస్
ఏజంటు. హైదరాబాదు (దక్కన్)

జపాను ప్రధాన మంత్రికి నెలకు రూ ౪౦౦ జీతము

తక్కినమంత్రులకు రూ ౬౦౦ లు

హైద్రాబాదు ఉపాధ్యాయమహాసభలో బాలికాబాలురు కార్యదర్శియగు సయ్యద్ మహమ్మద్ మెహిది గారి ఉపన్యాసము

"నేను జపానులో చాలదినములుండలేదు కాని చూచినంతమట్టుకు ఆదేశము నన్ను ఆశ్చర్యనిమగ్నునిగా జేసినది. ఈదినము పత్రికలజూచిన బొంబాయిలోజరుగు "సైతాన్ పరస్తి" అందరిహృదయముల భగ్నము జేయకమానదు. ఈబొంబాయి కల్లోలములు కేవలము ఒకభగవంతునికొరకై కట్టబడుమండపముకొరకై జరుగుటవల్ల ఇంకను విషాదకరమైనసంగతి. ఇట్టివిషయములువినియేగాబోలు నేను, నావెంబడి ఇంకొక హిందూ ప్రయాణికుడుండగా అతనియొక్క కెప్టన్ చాలఆశ్చర్యపడి, మీరు హిందూమహమ్మదీయులైనప్పటికిగూడ కొట్లాడక కలసి ప్రయాణముచేయుదురా?"అని అడిగెను. తరువాతవారికి నేనుచాల సిగ్గుచే యీవిషయములగూర్చి చెప్పవలసివచ్చెను. జపానులో ఇట్టివిషాదకరమైన కల్లోలములుకనబడవు. జపాన్దేశమందు జనులుచాల కష్టజీవులు. అక్కడ సేవకుడు మొదలుకొని రాజకీయ మంత్రివరకును దినమంతయు కష్టపడుదురుగాని మనదేశములోవలె చేతులుమోడ్చుకొని కాలుమీద కాలువేసికొని కూర్చొనియుండరు. మరియు అక్కడివారికి జీతములు ఆశ్చర్యజనకములు.

జపాన్ సామ్రాజ్యముయొక్క ప్రధానమంత్రి (అనగా సదరెఆజము) గారికి నెలకు ౪౦౦ రూప్యములు (హాలి) జీతమియ్యబడుచున్నది. అక్కడ ప్రతిమంత్రికిని నెలకు ౬౦౦ రూప్యములజీతము అక్కడి ప్రొఫెసరుకు నెలకునెలకు కనీసము ౧౫౦రూప్యములు, ఎక్కువపక్షమున ౩౦౦ రూపాయలు. అక్కడిఉపాధ్యాయులకు నెలకు౧౫ మొదలు ౫౦ రూపాయలవరకు ఉండును ఉపాధ్యాయినులకు నెలకు ౨౫ మొదలు ౭౫ రూప్యములవరకు జీతము. ఇంతతక్కువజీతము తీసికున్నప్పటికిని వారి జీవనవిధపు గౌరవము ఏమాత్రము హిందూ దేశములోకంటె తక్కువగాదు.

జపాన్దేశీయులకు రాజభక్తి మెండ. వారు తమచక్రవర్తిని భగవంతునిగాభావించెదరు.ఇందుచేతనేవారు ఇంతత్వరలో వృద్ధిజెందిరని నమ్ముచున్నాను.

అక్కడిస్త్రీలు సచ్ఛారిత్రులు. వారుతమభర్తలకు చాలఅణగియుందురు. ఇంతియేగాక వారిలో త్యాగబుద్ధిచాలఎక్కువ వారిలోచాలమంది బంగారు ఉంగరములకుబదులు ప్లాటినం ఉంగరముల పెట్టుకొనియుండిరి. ఏమనగా ప్లాటినము బంగారుకన్న విలువగలదనియు, ఎప్పుడైన జపాన్దేశము యుద్ధములవలన కష్టములలోనికివచ్చినవారి ఉంగరముల నిచ్చుటకు గాను పెట్టుకొనియున్నారనియు చెప్పిరి.వీరిని జూచి మన స్త్రీలుగూడ నేర్చుకొనినబాగుండును.

నేనుతుదకు చెప్పదలచుకొనినదేమనగా జపానువారిలో క్రమశిక్షణచాలఎక్కువ. వారిశిక్షణయే వారిని ఇంతగొప్పవారిని జేసినదని నమ్ముచున్నాము. వారిలో భూలోకములోనుండవలసిన గొప్పగుణములన్నియు గలవుగాని మనదేశములోనుండునట్టి "సైతాన్ పరస్తి" "నుస్తిపరస్తి" ఇట్టివిషయములుమాత్రము వారిలో లేవు.

నిజాంరాష్ట్ర పరిపాలనము

శేషాద్రి రమణ కవులు

నిజాంరాష్ట్ర పరిపాలనమను తీనుపేర భాషాప్రియులును యువకులునగు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి బి ఏ,బి యల్ గారు వ్రాసిన పుస్తకము చూడగలిగితిమి. ఇది డిమ్మి ౧/౮ సైజులో ౯౬ పుటల పరిమితగలిగి మంచికాగితములతో సుందరమగు ముద్రణముతో ఆకర్షణపాత్రముగ నున్నది. తొలిపలుకున శ్రీ పింగిలి వెంకటరామారెడ్డిగారు చెప్పిన "సముద్రమునంతయు నొక చిన్నకుండలో చేర్చినటుల నిజాంరాష్ట్ర పరిపాలనముయొక్క ప్రతిచిన్నవిషయము సామాన్యులకుగూడ సులభముగా తెలియునటుల చాల సంగ్రహముగ వ్రాయబడినది."అనివ్రాసిరి. ఇందెంతేని సత్యము కలదని గ్రంథ పాఠకులు గమనింపకపోరు ఇంతియగాక ప్రతాపరెడ్డిగారినిగూర్చి చెప్పిన "ఎల్లప్పుడును ప్రజాయోగక్షేమములకయి ప్రయత్నించు సురవరము ప్రతాపరెడ్డిగారు" అను వాక్యము సత్యపథమునను సరించియున్నది.

ఈగ్రంథము చాలచిన్నదైనను తెలిసికొనవలసినయంశములిందు విశేషించిగలవు. దొరతనమువారి ఆంగ్ల ఉరుదు నివేదికల నెన్నిటిని చదివినగాని తెలియరాని యంశములు సులభశైలిలో నిందుజేర్పబడినవి. తెలంగాణపు హిందూరాజులు కాకతిరాజులు, కుతుబుషాహులు, ఔరంగజేబుపాలనము తొలుతదెలిపి దక్కనుదేశము అసఫుజావారికి సంక్రమించిన విధము సంగ్రహముగాదెలుపబడినది. క్రమముగా నీరాజ్యమును బాలించినప్రభువర్యుల సంగ్రహ జీవితములుచెప్పుచు వారికాలము సౌభాగ్యపరిస్థితులువర్ణించుచు సర్ సాలార్ జంగు మంత్రివర్యుడు రాజకీయరంగమున ప్రవేశించికావించిన యద్భుతపరివర్తనము ప్రకృతి నాగరకతకు జేసిన ప్రసాదులు సక్రమముగా వర్ణింపబడినవి, స్వదేశసంస్థానములన్నింటిలో నైజాము రాజ్యము అగగణ్యమనిగుర్తించుటకనుకూలముగ అన్నింటికిగల ఆదాయము జనసంఖ్య వైశాల్యము బ్రిటిషువారికొసంగుకప్పములుగల పట్టికయు నిందుజేర్పబడినది.

మహాఘనతవహించిన సర్ మీర్ ఉస్మాన అలీఖాన్ బహాదరుగారి కాలమున జరిగిన రాజ్యాంగాభివృద్ధి యీగ్రంథమున ప్రధానస్థానమాక్రమించియున్నది. తదనుపారముగా నిచటిరాజకీయశాఖలు ప్రజాహితశాఖలు రాజ్యాంగములు తెలుపు సంగ్రహచరిత్రము ఉపయుక్తాంశములతో నిందుజేర్పబడినది. ప్రభుత్వము నకేయేశాఖలనుండి యెంతయెంత యాదాయమువచ్చునదియు నెంత వ్యయమగునదియు ఏమండలమున నేశాలశాలలున్నవియు అచటి రాజకీయచారిత్రిక ప్రకృతివిషయములతోగూడ వివరములో సంగ్రహించుట వగరవాసులకుగాక పల్లెప్రజలకుగూడ నీచిన్నపొత్త మత్యంతోపకరమని విశ్వసించుచున్నారము. పురాతత్వశాఖ గ్రంథకర్తగారికి అభిమానవిషయము ప్రాచీన పరిశోధనమున నీరిద్దఱుపథము నడచుచుండుటచేత దొరతనమువారి పురాతత్వశాఖవారలొసరించుకృషిగాక స్వానుభవముచే నాముద్రించినయంశములుగూడ నందుజేర్చి గ్రంథమునకు జారిత్రక గౌరవము పెంపొందించినారు. వీరికిగల రాష్ట్రాభిమానమునకును అనుభవమునకును ౫౭ పుటలలోని "మనరాష్ట్రములో నున్నట్టి ప్రాచీనశిల్పములు హిందూస్థానములో మరెచ్చటను లేవనవచ్చును." అను వాక్యమొక్కదానినుదాహరణముగా నొసంగవచ్చును.

నిజాంరాష్ట్రపరిపాలనము చక్కని యూపక్రమణికతో గ్రమపద్ధతిగ ప్రజావిజ్ఞానవృద్ధికి వ్రాయబడిన నూతనప్రచురణము. దీనివలన ప్రజలకెంతేనిలాభముకలదు, గ్రంథమున చేర్చిన రాష్ట్రపటముకూడ మాతృరాష్ట్రస్వరూపము గుర్తింప సాధనముగానున్నది. ప్రతాపరెడ్డిగారు, సంస్కృతాంధ్రాంగ్ల భాషలందేకాక ఉరుదునందుకూడ మంచివిజ్ఞానము గలవారు. బ్రిటిషుఅవరనమున జెరిగి విద్యాబుద్ధు లలవరచుకొన్నవారు. ప్రజాసేవకచటి విద్యార్థులు గావించుకృషి చూచినవారు. కావనే రాష్ట్రాభ్యుదయమునకు అత్యంతోపయుక్తమగు నిట్టిపుస్తకము ప్రకటించి స్వల్పక్రయమునకు ౭౦-౫-౦ ఒసంగుచున్నారు. దీనివలన వచ్చు ఆదాయము నైతము వీరపేక్షించుటలేదు. రాష్ట్రీయులీగ్రంథమువలని ఉపయోగముబడసి గ్రంథకర్తకృషి ఫలితంబుచేయుదురుగాక.

ఆంధ్ర యువతీమండలి

దసరా సమావేశము

సభము రెడ్డిహోష్టింగుహాలులో, సమయము విజయదశమి. ఆదివారము సాయంకాలము ౪ గంటలు అధ్యక్షురాలు శ్రీమతి రంగమ్మరెడ్డిగారు, విషయము ఉపన్యాసములు, తమాషాలు, నృత్యము, నాటకము, వివిధవాద్యసమ్మేళనము.

సోదరీమణులు పాల్గొన ప్రార్థితులు.

బూర్గుల అనంతలక్ష్మిదేవి అగ్రాసనురాలు.

ఎల్లాప్రగడ సీతాకుమారి బి. ఏ. కార్యదర్శిని.

రాజాపన్నాలాల్ గారికి అభినందనములు

సాహుకారులపక్షమున హైదరాబాదు సంస్థాన శాసనసభకు ప్రతినిధిగా విజయమందినందుకై రాజా పన్నాలాల్ పిత్తిగారిని అభినందించుటకు పోయిన శుక్రవారము సాయంకాలము హైదరాబాదు మార్వాడి మండలివారి యాజమాన్యమున నొకసభ జరిగెను. రాజాబహద్దర్ వెంకటరామారెడ్డి, ఓ.బి.ఇ.గారు, దివాన్ బహద్దుర్ యస్. అరవముదయ్యంగారు యం బి.ఇ., పింగిలి కోదండరామారెడ్డిగారు, ఆర్ యస్. నాయక్. చందూలాల్ గారు. గోవర్ధనలాల్ గారు, బంకట్ లాల్ బద్రూకాగారు, కిష్టాగారును వచ్చినవారలలో ప్రముఖులు.

ప్రాధమికవిద్యా ప్రాముఖ్యత

అజారు ౧౬వతేది ౧౩౪౬ఫ. బుధవారము సాయంత్రం ౫౦౫-౩౦లకు అగాపురము-ధోబీఘాట్ లో ప్రజాసేవక సంఘ పక్షమున విద్యాదాన పాఠశాల ప్రారంభోత్సవము నవాబు మిర్జాయార్జంగు బహద్దరుగారి అధ్యక్షతన జరుగును. ఆసందర్భమున శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు బి.ఏ.,బి.ఎల్ మరియు మాల్వీసయ్యదు సరాజుల్హసన్ గారు మొదలగువారు"ప్రాథమికవిద్యా ప్రాముఖ్యత" గురించి ఉపన్యసించెదరు.

ఉద్యోగ విషయములు

—సర్ఫెఖాసు ముబారకు మంత్రియగు నవాబు సాదతుజంగు బహద్దురు, కార్యదర్శియగు నవాబు యామీన్ యారుజంగు బహద్దురుగార్ల ఉద్యోగకాలపరిమితి తీరిపోవుటచే విరమించి, రెండవవారు నవాబు బసాలతుజంగు బహద్దరుగారి ఎస్టేటులో కంట్రోలరుగా నియమింపబడుదురని తెలియుచున్నది, వెనుక నూభాదారును, ప్రస్తుతము పైఎస్టేటులో కంట్రోలరుగా పనిచేయుచున్న నవాబు దారాజాజంగుబహద్దురుగారు సర్ఫెఖాసు మంత్రిపదవిని స్వీకరించిరి.

—కెల్లంగ తాలూకా అధికారియగు మౌల్వీ ఖలీలొద్దీన్ గారి పైగల కొన్ని నేరములచే వీరిని క్రిందికిత్రోసి రు౧౫౦ల గ్రేడుపై మంచిరేగాము తాలూగాపై పంపించిరి.

తహశీల్దార్ల మార్పులు

ఈదిగువ తహశీల్దార బందోబస్తు శిక్షణ అబాన్ ౧౩౪౫ఫ.వరకు ముగిసియుండుటచే వీరిని దిగువవిధమున మార్పుటకు అనుమతించిరి.

౧. శ్రీయుత పరమానందరావు వాల్ గారిని ఔరంగాబాదు సూబానుండి వరంగల్లుసూబాకు. ౨. మౌల్వీవజీరొద్దీన్ అహమదు (మంజిలేగామతహశీల్దారు)గారు ఔరంగాబాదుసూబానుండి వరంగల్లుసూబాకు, ౩. అకిసెట్టిపేట తాలూకాధికారియగు మౌల్వీఅహమదుఅబ్దుల్ హమీదుగారిని నిజామాబాదుజిల్లాకు, ౪. జాల్నా తాలూకాధికారియగు మౌల్వీ హసముల్లజ మాగారు పర్బదికి. ౫. నజామాబాదు తాలూకాధికారియగు మౌల్వీఆగామహమూదలీగారిని జాల్నాకు.

(పై) ౧—౨ నెంబర్లుగలవారు పైనూభాదారులనుండి యేదైన తాలూకాపై పంపబడుదురు.

—జాల్నా గౌరవ న్యాయాధికారియగు మౌల్వీనులాంపునేస్ గారు అబాన్౨౫వ తేది నుండి రెండుమాసముల సెలవు తీసికొనినందున వారిస్థానే ఖోకర్దన్ న్యాయాధికారిని నియమించి వీరిపదవిపై తో ఖదరుమిరారు ప్రొబేషనరును ఏర్పరచిరి.

ఆర్. ఆర్. గోపాల్
జనరల్ క్లాత్ మర్చంటు

జూబిలీఫస్టుప్రైజ్ మోటారుకారు
1936 మాడల్ పాపులర్ ఫోర్డు మోటారు
షోరూములో పెట్టియున్నాము పోయి చూడండి.
దసరా, దీపావళి బహుమతులుగా పంపుటకు, ప్రభువుగారి జన్మదినోత్సవములో వాడుటకు, ఉపయోగించు సమస్తవిధములైన బట్టలు. కొత్తస్టాకు వచ్చియున్నది,
౫-౦-౦ లు బట్టలు కొనువారికి ప్రైజు టిక్కెట్టు మోటారుకారుది యివ్వబడును.
బ్రాంచి: ఆబిడ్ రోడ్ టెలిఫోన్ నెం 751
సదరు దుకాణము పత్తర్ గట్టి. టెలిఫోన్ నెం॥ 576

నిజాంరాష్ట్రపు

ఆదాయవ్యయములు

౧౩౪౬ ఫ. కి అంచనా

"మహోన్నతవహించిన ప్రభువుగారి వివేక యుతమైనట్టియు శుభకరమైనట్టియు పరిపాలనలో హైదరాబాదు సంస్థానము, దేవునిదయ వలన, నాకిప్పుడు సంబంధించియున్న ఆర్థిక శాఖవిషయములో, నిరుపయోగమైనదశను ఇంతవరకును అనుభవించినది. ఏలయన, ఈసంస్థానముయొక్క ఆదాయవ్యయములు, ప్రపంచార్థికమునకు సిసగూడ ఎరుగక్కుని, పడిపోవుటయేగాక ఇప్పుడున్న పన్నులను హెచ్చించుటగాని క్రొత్త పన్నులను వేయుటగాని అవసరము లేకయే. ప్రతిసంవత్సరము కొంతమిగులుచున్నది. మరియు ఇంతవరకును. కరువు, ఇంకను అట్టి అసాధారణములను కారణములచే ప్రసాదించబడినట్టి మాఫీలనటుంచి, సాధారణమైన భూమిపన్ను మాఫీలును, సుంకపుపన్ను తగ్గింపులునుగూడ జరిగియున్నవి. అంతేగాక ప్రతిసంవత్సరాంతమున ప్రభుత్వశాఖలను మిగిలిన నిలవలనుబట్టి చూచిన, ఏశాఖనుగాని మంజూరుచేయబడిన మొత్తముని విషయములో ఏమినిరోట్లుతనము చూపబడలేదనియు, నాటికి అవసరమైనంతకంటె ఎక్కువమొత్తముతే ఒసగబడినవనియు తెలియగలదు." అని హి. ఘ న. నిజాం ప్రభుత్వ ఆర్థిక శాఖమంత్రియగు రైట్ ఆనరబిల్ సర్ ఆక్బరు హైదరీనవాబుజంగుగారు ౧౩౪౫ ఫ. ఆదాయవ్యయ నివేదనపత్రమును గతసంవత్సరముల ఆదాయవ్యయముల లెక్కలను పరిశీలించుచు చెప్పుచున్నారు.

౧౩౪౫ ఫ. వివరములు

౧౩౪౫ ఫ. లెక్కలన్నియు పూర్తిగా తేల్చబడినవి. ఆసంవత్సర ప్రారంభములోవేసిన అంచనాప్రకారము ఆదాయము ౮౫౫ లక్షల ౫౦ వేలును, ఖర్చు ౮౫౯ లక్షల ౬౫ వేలును కావచ్చునని ఊహించబడెను. సంవత్సరము ముగియబోవుచుండునపుడు సవరణ అంచనాప్రకారము ఆదాయము ౮౫౪ లక్షల ౭౯ వేలున్ను, వ్యయము ౮౫౩ లక్షల ౧౫ వేలున్ను కావచ్చునని తెలచబడెను. కాని ఇప్పుడు తుదకు తేలిన లెక్కలనుబట్టి ౮౫౫ లక్షల ౧ వేయి ఆదాయమున్న ౮౫౫ లక్షల ౫౭ వేల వ్యయమున్న అయినది. కొబట్టి మిగులు మొదలు అనుకున్న ౧౮ లక్షల ౫౫ వేలుగాక రెండవఅంచనాలో అనుకున్న ౧౫ లక్షల ౬౧ వేలుగానిగాక ౧౩ లక్షల ౧౯ వేలు అయినది.

ఆబ్కారీశాఖయందు బడ్జెటు అంచనాకంటె ౧౫ లక్షల ౬౫ వేలు హెచ్చుటచే ౧౬౩ లక్షల ౬౫ వేలు ఆదాయమువచ్చెను. దీనికి మద్యపానపద్ధతి అమలుచేయుట కొంతవరకును, పూర్వసంవత్సరముల సంబంధమగు బాకీల వసూళ్లు కొంతవరకును కారణములు. స్టాంపులలో బడ్జెటులెక్కమీద ౧ లక్ష ౬ వేలు హెచ్చుటచే మొత్తము ౫౧ లక్ష ౬ వేలు ఆదాయమువచ్చెను. కొంగిదపునోట్లశాఖలో బ్యాంకులిచ్చిన వడ్డీలవల్ల బడ్జెటులెక్కకంటె ౧ లక్ష ౧౮ వేలు హెచ్చుటచే ౧౮ లక్షల ౪౮ వేలు ఆదాయమువచ్చెను.

ముఖ్యముగ గమనించవలసినది రైల్వేల వల్ల వచ్చినలాభము. ఇది ౧౦౮ లక్షల ౫౫ వేలు. బడ్జెటులెక్కప్రకారము ఇది ౧౦౫ లక్షల ౪౧ వేలు. రెండవ అంచనా ౧౦౩ లక్షల ౫౫ వేలు.

మొత్తముమీద మనఆర్థికశాఖ ప్రపంచార్థికదుస్థితి నెదుర్కొనుచున్నను, కొన్ని విడిశాఖలకు దానిదెబ్బ తగులకపోలేదు. సుంకపుపన్నులవల్లవచ్చిన ౯౧ లక్షల ౬౬ వేల ఆదాయము బడ్జెటులెక్కకంటె ౧౧ లక్షల ౩౪ వేలు తక్కువగను. రెండవ అంచనాకంటె ౩ లక్షల ౩౪ వేలు తక్కువగను నుండెను. భూమిపన్నులవల్ల వచ్చిన ఆదాయములోకూడ నిష్టే ౭ లక్షల ౫ వేలుతగ్గెను. ఈరెంటికిని ఆర్థికదుస్థితిచేరైతుల స్థితిచెడగా ప్రభుత్వమువారు భూమి పన్నులో కొంత మాఫీచేయవలసి వచ్చుటయు. సుంకములు వస్తువులధరలపై ఆధారపడియుండునవి గనుక ఆర్థికదుస్థితిలో ధరలు తగ్గుటచే సుంకములుకూడ తగ్గవలసి వచ్చుటయు కారణములు.

౧౩౪౫ ఫ. అంతమున వివిధప్రభుత్వ శాఖలవద్ద ఖర్చుగాక నిలవయున్న ధనముతో కలిసి వ్యయము మొత్తము ౮౫౫ లక్షల ౮౩ వేలు. దీనికి సరిగనుండు బడ్జెటుఅంక ౮౫౯ లక్షల ౬౫ వేలు, రెండవఅంచనాలెక్క ౮౫౩ లక్షల ౧౫ వేలు.

౧౩౪౫ ఫ. బడ్జెటు తయారు చేయునపుడును, తర్వాత సంవత్సరమధ్యలోనుజరిగిన అసాధారణవ్యయముల మొత్తము ౫౧ లక్షల ౭౦ వేలు. ఇందు గమనించదగిన కొన్ని అంశములు గలవు. వాలాషాన్ రాజకుమారుల సంచారము లక్షా ౧౪ లక్షలు. జార్జిచక్రవర్తి రజతోత్సవనిధికై ౫ ౧/౨ లక్షలు, హైదరాబాదు విశ్వవిద్యాలయమునకై ౧ లక్ష ౫౯ వేలు. రవీంద్రనాథటాగూరుగారి విశ్వభారతి కి ౫౫ వేలు. క్వెట్టా భూకంపబాధితుల సహాయార్థము ౧ ౧/౨ లక్షలు, బ్రాడ్కాస్టింగుకు ౫ ౧/౨ లక్షలు, విమానాలకై ౫౫ వేలు—ఈఖర్చులను గమనించదగినవి.

మనరాష్ట్రపు బడ్జెటు లెక్క త్రైవార్షికము (అనగా ఒక్కసారి ముందుగా మూడేండ్లకు లెక్కలను తయారుచేయుపద్ధతి) అందు ౧౩౪౪ ఫ. క్రొత్త త్రైవార్షికకాల ప్రారంభము. కొబట్టి అంతకుముందు త్రైవార్షికకాలములో ఖర్చుగాక మిగిలినమొత్తముల పంపకము ౧౩౪౪లో జరిగినది. అందు ౫౦ లక్షల ౧౫ వేలు వివిధశాఖలకీయబడెను. అందులోను ౩౫ లక్షల ౮౦ వేలు మాత్రమే ఖర్చయ్యెను. ౧౩౪౫ ఫ. ప్రారంభమున వివిధప్రభుత్వ శాఖలవద్ద మిగిలిననిలవ ౧౨౧

అతడు
ఘనశాలి
మహాబలశాలి

అందువలనే ఆభారమైన కిరీటము, సింహముపూన్చిన రథము.

నేడు నీకు కిరీటము అక్కరలేదు.
సింహంపూన్చినరథమక్కరలేదు.

కాని నీకు ఆ బలము
మాత్రము అవసరము

నాడు లేనిపనుల నెన్నింటినో నేడు నీవు చేయవలసివున్నది.

ఇందుకు బలమైననరాలు, పుష్టిగలదేహము, ఉత్సాహమునిచ్చుఉష్ణరక్తమునుకావాలి.

వీటిని నీకు ప్రసాదింపగలది—నిన్ను నేటి వీరునిగా చేయగలది "అమృత" సేవనము.

బలహీనుని మహాబలశాలిగా చేయగలది.

అమృత

స్వాతంత్ర్యము—పొందుటకు

INDEPENDENCE

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వాతంత్ర్యతపొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1. జీతము లేక మంచికమీషను
2. పరంపర వేతనము
3. ప్రావిడెంటుఫండు లాభములు
4. శాశ్వతోద్యోగము
5. అందరికి ఉపయోగపడు పద్ధతులు
6. మీ జయమునకు కావలసిన అవకాశము

మీ విజయము స్థిరము

ఏలననగా:—మా పట్టాలు రద్దుకానేరవు.
అనేకత లాభములు ప్రతి పట్టాకునుగలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదముల వలన లాభములుగలవు.
మానిశ్చలత్వము నిస్సందేహము.
పాలిసీలుహామీనామాతో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు:—

దీ స్టార్ ఆఫ్ ఇండియ ఐ.ఓ.జి.
ఆష్యూరెన్సుకంపెనీ, లిమిటెడ్
(మదరాసు)
బ్రాంచి: హనుమకొండ

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
రీజనల్ ఆర్గనైజర్

తంతి అడ్రసు "సంఘోయి" స్థాపితము ౧౯౧౦

23 సం॥ రములనుంచి బ్రిటిషురాజ్యమంతయు స్త్రీరోగ చికిత్సా నైపుణ్యాలని గొప్ప ప్రఖ్యాతిబొందిన

డాక్టర్ రత్నం బ్రదర్సు మెడికల్ హాల్ 252 బి. మలకపేట హైదరాబాదువారి గ్యారంటీమందులుస్థాపితం1914

లోగడ అనేక మందులతోని ఇంజక్షనులు చేయించుకొని పదరి ప్రాణముపిసిగి నిరాశచేసుకొన్నవారు, మామందువల్ల ఆరోగ్యవంతులై మంచిఫలమును బొందగలరని మనవిచేయుచున్నాము. స్త్రీలకు బహుష్టులో నొప్పి రెండుమూడుకాలములుగా చిప్పన్న సంతానవంతులగుటకు, చిరకాలమునుచిప్పన్న తెల్లకుసుమ, రక్తకుసుమ, యోనిలోపోటు, వ్రణములు, ... అజీర్ణము, దమ్ము, ఆయాసము, ... చేయలేకపోవుట, తలనొప్పి, ... గర్భంరాకుండుట, ౫ విధములయిన వంధ్యత్వములు, ౧ కదళీవంధ్య, ఒకసంతాన మొప్పుడో కలిగి ... గర్భకోశమందు దుర్మాంసపు కండలుపెరిగి ఆపరేషను చేయించుమన్నను పదరక తిరిగివచ్చుచుండుటచే సంతానకొమ్మెప్పు లేకుండుట, ... ప్రవేశింపక గర్భంరానివారికి, ౩ గర్భస్రావి. గర్భవతులైన ౩-౪-౫-౭ మాసములలోనే గర్భస్రావంగకిగి సంతానం నిలువకపోవుట ... శిశువులు చనిపోయి, ... ప్రసవించుట ౫ బలము, రంపరోగములు, మేహరోగములు, ... గర్భమునందు క్రిములుండుటచే మురక, తాపము, వ్రణములు, అతి కామేచ్ఛగలుగుట, పై ౫ విధములయిన వంధ్యత్వము వదల్చబడును, స్త్రీలకు ... కొట్టుకొనుట, మాటరాకుండుట. పిచ్చికేకలు, నవ్వుట, యేడ్చుట, ... సంతానవతులుగ జేయబడును. అసలు గర్భిణి రాకుండ వుండవలెనన్న వారికి గర్భము రాకుండ చేయబడును. ఆపరేషను చేస్తేగాని జలవంతముగా గాని శిశువుల ప్రసవింపలేని వారిక లోపలికి మందుతో సుఖముగా ప్రసవించునట్లు చేయబడును.

వరుసగా స్త్రీసంతానముగలిగిన వారికి పురుషసంతానము గలుగునట్లు చేయబడును. తలిదండ్రులు కురూపులయినను సురూపముతో చంద్రబింబమువంటి సంతానము గలుగునట్లు చేయబడును, స్త్రీలు ... సంతానవతులుగా చేయబడుదురు. గర్భిణీ స్త్రీల రోగములన్నియు గర్భిణీ ... కడుపులోనిశిశువు తిరుగక, బిగపట్టుట, పోటు వగైరాలు కుదర్చబడును. పైసంగతులన్నియు మీకు ఆశ్చర్యముకలిగించి నమ్మకముండదని మాకు తెలిసినవిషయమే. గాని రసజ్ఞులైనవారు మాతో ముఖాముఖిని మాట్లాడినచో, అనుభవములు శాస్త్రప్రమాణములు చూపి వారిసందేహములన్నియు దీర్చగలమని విన్నవించుకొనుచున్నాము. స్వయముగా రాజాలనివారు పోస్టుబిళ్లలు పంపుతూ వివరములు వ్రాసినచో తెలుపబడును. పోస్టుబిళ్లలు పంపినవారికే జవాబు.

[illegible] బడ్జెటు [illegible] చేసెను. [illegible] లో [illegible] రూపాయలు ఖర్చు చేయనున్న [illegible]. ౧౩౪౬ ఫ. లో ఇప్పటికి [illegible] ౧౦ లక్షల౭౫ వేలు మాత్రము ఖర్చు చేయబడును ఇంకను ౮ లక్షల ఖర్చు కాగలదు. ౧౩౪౬ ఫ అంతములో వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ౧౩౧ ల క్షల [illegible] వేలు నిలవయుండును.

౧౩౪౫ ఫ. రెండవ లెంచనా

[illegible] లెక్కలు పూర్తిగ తయారుకా లేదు కాని రెండవ అంచనా తయారైనది క్రింద ఆదాయము, వ్యయము, నిలవ మొదటి రెండ వ అంచనాల వారీగా చూపబడినవి

మొదటి అంచనా రెండవ అంచనా

ఆదాయము [illegible] [illegible]

వ్యయము [illegible] [illegible]

నిలవ [illegible] [illegible]

మొదటి అంచనాలో కంటె ఈసారి భూమిపన్నులో [illegible] లక్షలు సుంకములో, [illegible] లక్షలు [illegible] లో. [illegible] లక్షలు [illegible] వచ్చినవి [illegible] వచ్చుట [illegible] సరిహద్దులో కొన్ని ఉన్నవి కాని మొత్తము మీద ఆదాయములో లోటువచ్చుచుండు ను మునుముందు [illegible] అని [illegible] హైదరి గారు తెలుపుచున్నారు. జాగీర్లలో [illegible] అధికారము కూడా సంపూర్ణముగా ప్రభుత్వ వశమునకు తెచ్చినతర్వాత [illegible] ఆదాయ ముయొక్క అభివృద్ధి ఇంకను బాగుండునని [illegible] చుచున్నారు

[illegible] అదవులవల్లవచ్చు [illegible] ఆదాయము బడ్జెటులో చెప్పినదానికంటె తగ్గను టప్పాఖానా ఆదాయములోకూడ కొద్దిగా తగ్గుదల కనిపించినను, బడ్జెటు లెక్క ప్రకార మే యున్నదనుచు, హైదరిగారు ఇట్లువ్రా యుచున్నారు "ఈ శాఖ [illegible] రెండు విధముల టప్పాఖానా లుండుటవల్ల ఒకపనియే రెండుసారులు జరుగు టయు వృథా వ్యయమున్న సంభవించుచుండు ట చాల విచారకరమైన సంగతి ఫెడరేషను స మస్యలు పరిష్కారమైనతర్వాత మ ఘ. వ ని జాంగారి టప్పాఖానాలకు వాటిపూర్తిపని వద [illegible] తద్వారా అవసరమైన వృథా [illegible] తప్పించుటకును ఒకఏర్పాటు చెప బడునని నమ్ముచున్నాము"

[illegible] లో [illegible] ఖర్చుబడి [illegible] లో ౧౦౫ లక్షల [illegible] వేలు లాభముండియుండె [illegible] ౧౩౪౬ ఫ. లో [illegible] లక్షల [illegible] వేలు రావచ్చునని తెలుపుచున్నది ఈ సంవత్సరము క్రొత్తగా [illegible] లక్షల [illegible] వేలు పెట్టుబడి వ్యయమైనది

[illegible] లో [illegible] వేలు నష్టము అయినను ఈఏర్పాటు బాగుచేసినతర్వాత ఈనష్టము పోవచ్చునని హైదరిగారి ఆశ.

వ్యయములో వివిధప్రభుత్వ శాఖలవద్దనున్న ఖర్చుగాక నిలవమొత్తములు [illegible] లక్షల [illegible] వేలు, [illegible] లక్షల [illegible] వేలుని కరమైనవ్య యముఅయినది ఈమిగుల్లోనుండి [illegible] లక్షలు [illegible] శాఖ కీయబడినవి

అసాధారణ వ్యయములో రాజకుమారుల ప్రయాణవ్యయము మున్నగువాటికి [illegible] లక్షలు ఖర్చైనది ఇప్పుడు రాజకుమారుల సొంతఖర్చు ము ఘ. వ నిజాంగారి సొంతఖర్చునుండి చేయచే యబడి నిర్ణయించబడినది గావమునుండి ఈ అ సాధారణవ్యయము మన లెక్కలోనికి రాదని హైదరిగారు సూచించుచున్నారు. ఢిల్లీలో ధర్మ కార్యానికై ౧/౩ల క్షయు, బిల్డింగ్సు [illegible] [illegible] గారి విగ్రహనిర్మాణార్థమై ౧/౩ల క్షయు అసాధారణ వ్యయములోనే చేర్పబడి నవి

———

కూరలు సిద్ధముజేయునందులకు

"సాగ్‌సుందర్"

నుపయోగింపుడు

అన్ని మసాలాలు దీనిక్రింద రద్దు ధర ౧ పౌండు 0-10-0, అర్ధపౌండు 0-5-4 పావు పౌండు 0-2-8 మరియు గరమసాల, బొంబాయి మసాల ఊరగాయమసాల, మురబ్బాలు,ఊరగాయలు మరియు శ్రేష్ఠమైన తేయాకు, మ్మలవదుగుదు జిల్లాలలోనివారే వి పి ఖర్చులు భరింపవలయును

బి సి. జగ్ మోహన్

సాగ్ సుందర్ మరియువాల్కు

సైజింగ్ వర్క్సు

మాహెరాజ్ ఉస్మాని తారాఫీసు

AGAINST

Diabetes mellitus

LOBULINA

The World's most efficient Anti Diabetic Specific The Product of Swiss Serum & Vaccine Institute, Berne, Switzerland If your Chemists do not have stock of LOBULINA send your order direct to the Sole Representative,

DR. JEAN F STRANDGARD, DIABETES EXPERT, BANGALORE

స్విట్జర్లండు దేశములో ప్రపంచము లోకెల్ల ప్రసిద్ధిచెందినస్విస్ సిరంఅండువాక్సీన్ యిన్‌స్టిట్యూట్, బెర్ను వారివల్ల తయారుచేయుబడిన "లోబులీనా" అను అతిమూత్ర నివారిణి.

అతిమూత్రిములో మెలిటస్ అనువ్యాధికి యిది సాటిలేనిదని ప్రముఖులైన అతిమూత్రవ్యాధి చికిత్సకులచే అభినందించబడి వాడబడుచున్నది ఇప్పుడు నేను ఇండియా మొత్తములో అతిమూత్ర వ్యాధులకున్ను, రక్తవృద్ధికిన్ని చికిత్సలు చేయుచున్నాను దీనికి నేను "లోబులీనా"కే ఋణపడియున్నాను

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో

డాక్టరు జీన్ యఫ్. స్ట్రాండుగార్డు

అతిమూత్రవ్యాధికి స్పెషలిస్టు

బెంగుళూరు

ప్రకటన

దీనివలన సమస్తజనులకు తెలియపరచుటయేమనగా మాతండ్రియగు శేబల్లిలచ్చయ్య వ॥ రామయ్య వయస్సు ౬౦ సం॥ రంలు - సల్దారు ముకద్దం మాలి వ కొత్తాలిపటేలు మవుజే అడవిదేవలపల్లి తా॥ మిర్యాలగూడెం జిల్లే నల్లగొండ సన్ ౧౩౪౨ ఫసలినుండి అనగా సుమారు ౪ సంవత్సరములనుండి పిచ్చివాడై తన మంచిచెడ్డలను గుర్తించ శక్తిలోలేదు కాబట్టి సన్ ౧౩౪౨ ఫ నుండి ఇప్పటివరకు ఆయనఅప్పులు తీసు కొనుటగాని లేక ఏదైన మాహిదాచేయుటగాని జరిగినను, ఇకముందుజరిపినను మేముఏమాత్రముబాధ్యులము కాము ప్రస్తుతంగల ఆస్తి వ వతన్‌లు మానాయినగారి స్వార్జితములుకావు. పిత్రార్జితమైయున్నవి కావున ఆయనకు అట్టి ఆస్తిని విక్రయించుటకుగాని, రహన్ పెట్టుటకుగాని ఏవిధమైన ముంతిఖల్ చేయుటకుగాని హక్కువుండదు ౧౩౪౨ ఫ. కి పూర్వముకూడా చాలాకాలమునుండి ఆయన సంసారవిషయములో జోక్యము కలిగించుకోక మాపోషణక్రిందనే ఉంటూవుండెను. ఇందుచే తెలుపుటయేమనగా మాతండ్రిగారు పిచ్చివాడగుటచే తను, మాకు ముంతజింఖాందార్ హైస్యతుతో లేకపోవుటచేతను ఆయన ఇదివరలో జరిపిన మరియు ముందుజరుప బోవు ఏవ్యవహారముకూడా ఖానూనన్ చెల్లనేరదు. ఫఖ్తు తా॥ అజూరు ౧౮ వ తేది ౧౩౪౬ ఫసలి

దస్తఖతులు

శేబల్లి కోటయ్య } వ॥ లచ్చయ్య సా॥ అడవి
యూ సైదయ్య } దేవలపల్లి తా॥ మిర్యాల
గూడెము

వెస్టెండు టాకీస్

అక్టోబరు 24 శనివారము మొదలు

కొల్హాపూర్ సినిటోన్ వారి

ఖోత్రాక్ హింద్

రత్నాబాయి మున్నగు పాల్గొనిరి

రాబోవు చిత్రము ఖుషియాంకె జోగన్

వఫాదార్ అపురతు

కృష్ణా టాకీస్ గుల్జారుహౌసు

26 అక్టోబరు 1936 గురువారము మొదలు

హరిశ్చంద్ర ఆర్టుప్రొడక్షన్ వారి

భారత్ - కా - లాల్

నటకులు

ఛంద్రరావు, కదం, మిస్. ఫిరోజ్ అండ్ లాటూర్

సెంట్రల్ టాకీస్

నేడు ప్రదర్శింపబడుచున్నది

పారమౌంటు చిత్రము

బన్‌సిరి బాల

గోహర్ [కర్నాటకి] అమరగానము

శంకర్ - భావప్రకటనకు పెట్టింది పేరు,

రాబోవుచిత్రము-ప్రభాతకంపెనీవారి

జగత్ప్రసిద్ధ చిత్రము

అమర జ్యోతి

అద్వితీయ శిల్పము

దుర్గాఖోటి శాంత ఆప్టె పాల్గొనిరి

రాయల్ టాకీస్

నేటి రాత్రి

ఈస్టర్న్ ఆర్ట్సు చిత్రము

షేర్-కపంజ

సర్దార్ అక్తర్

మిస్టర్ నజీర్

మిస్ ఆశాలత

యాస్మీన్

వృందాసిని పాల్గొనిరి.

రీగల్ టాకీసు

౨౨ గురువారము మొదలు

దసరాకు ప్రత్యేకము

చంద్రసేన

నలినీ తార్కాడ్ హావభావవిన్యాసముల

యిది వరపురాయి

గోలకొండ పత్రిక

ధాతనామ సం॥ ఆశ్వయుజ శు॥ ౧౪

గురువారము

౧౩౪౭ ఫ. ఆయవ్యయ పత్రము

—

రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరి హైదర్ నవాజ్ జంగ్ బహాదర్ గారి యాజమాన్యమున ను. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి ఆర్థికశాఖ ప్రతిసంవత్సరము ఖర్చులుపోను ఆదాయమునుండి మిగులు చూపుచుండుట అనేకుల ప్రశంసను బడసినది. దీనికి ముఖ్యకారణము "డిపార్ట్మెంటలై జేషన్" పద్ధతి ననుసరించి ఈ రాష్ట్రపు ఆయవ్యయముల పరిపాలనజరుగుచుండుటయని చెప్పబడుచున్నది. "డిపార్ట్మెంటలై జేషన్ పద్ధతి" యనిననేమి? ఈపద్ధతినిగూర్చి సర్ అక్బర్ హైదరిగారు ప్రతిసంవత్సరమును ఆయవ్యయ నివేదనపత్రములో వివరణమును ప్రకటించుచున్నారు. ఈపద్ధతియొక్క ప్రధానలక్షణమేమన, ప్రభుత్వశాఖ యొక్కగాని ఖర్చులకై మంజూరుచేయబడు మొత్తములో సంవత్సరాంతమున మిగిలినది ప్రభుత్వముయొక్క సామాన్యాదాయములో చేర్చబడక ఆశాఖయొక్క అధీనములోనే మూడేండ్లుముగియు వరకు ఉండును. అటుతర్వాత్నైనను మిగిలినదానిలో సగము తిరిగి ఆయాశాఖలకే పంచిపెట్టబడును. తక్కినదిమాత్రమే సామాన్యాదాయములో చేర్చబడును. సాధారణముగా ప్రతిసంవత్సరాంతమునను వివిధశాఖలవద్ద మిగిలియుండుధనమును సామాన్యాదాయములో చేర్చు పద్ధతియున్నచో, ప్రతిశాఖయు తమకు మంజూరుచేయబడిన ద్రవ్యమును వేగముగా సంవత్సరాంతములోపలనే దుబారాగా ఖర్చుచేయుటకు ప్రారంభించి, తీరలో ఆదనపువ్యయమునుకూడకోరుస్థితికి రాగలదు. డిపార్ట్మెంటలై జేషన్ పద్ధతివలన అట్టిదుబారాఖర్చు తప్పుచున్నది ఈవిధముగను, సాధారణముగ ప్రతిసంవత్సరము లెక్కకురాదగిన ఆదాయవ్యయములనుండి అసాధారణాదాయ వ్యయములను వేరుగచేయుపద్ధతి మున్నగునవి కొన్నింటివల్లను — మనఆర్థికశాఖ ప్రతిసంవత్సరము మిగులునే చూపుచున్నది. ఇతరరాష్ట్రములలో ఆర్థికదుస్థితిచే ప్రభుత్వముల ఆయవ్యయములు తారుమారగుచుండ మనరాష్ట్రము లో ఆర్థికసైర్యమును కాపాడగల్గినందులకు సర్ అక్బర్ గారు ఈ

సారి ౧౩౪౭ ఫ. ఆయవ్యయపత్రనివేదనమందు వెల్లడించిన సంతృప్తి అభినందించదగినదే.

ఆర్థికశాఖమంత్రిగారు ౧౩౪౭ వ ఫసలీఅంతమున ౭౩ లక్షల ౧౯ వేలు వ్యయముకంటె ఆదాయము హెచ్చుగనుండగలదని ఆశించుచున్నారు. అనగా ౧౩౪౫ ఫ. మొదటి అంచనామిగులుకంటె ౧౩౪౬ ఫ. అంతమున ౪ లక్షల ౭౩ వేలును, ౧౩౪౫ ఫ. అంచనా మిగులుకంటె ౩ లక్షల ౭౪ వేలును అదనముగమిగులును. క్రొత్తపన్నులేవియు వేయకనే ఇంతమిగులుచున్నదని ఆర్థికమంత్రిగారు సంతృప్తి జెందుచున్నారు. కాని ప్రభుత్వముయొక్క ఆదాయవివరములను చూచినచో దాదాపు వడింటమూడుపాళ్లు భూమిపన్నువలన వచ్చినదేయని తెలియగలదు. అంతేగాక సుంకపుపన్నును వ్యాపారస్థులు చెల్లించిన మతిరిగి అదికొంతవరకు భూమిపన్నుకట్టువారలమీదకూడ పడుచున్నది. ఇక్క రైల్వేలవల్లవచ్చు ఆదాయములోను ఆబ్కారివల్ల వచ్చుఆదాయములోను, తదితరములగు కొన్నిపన్నులలోను కొంతభాగమునేరుగా గాకపోయినను, భూమిపన్ను కట్టువారలమీదకూడ పడుచున్నది. కాబట్టి క్రొత్తపన్నులు ఏవియు లేకుండ మిగులు చూపించుచున్నందుకు సంతృప్తివహించి యూరకుండుటకంటె, మనఆర్థికస్థితి బాగున్నందుకు భూమిపన్నుకట్టువారలపై భారము తగ్గించి, ఆలోటును, ఆదాయపుపన్నుతోను, పెద్దజీతములలో మనరాష్ట్రస్థితినిబట్టి న్యాయమైన తగ్గింపులతోను భర్తీచేయునిమయము ఆలోచించుట మంచిదని సూచించుచున్నాము. ౧౩౪౪ ఫ. ఆయవ్యయనివేదన పత్రమందు వ్రాయుచు ఆర్థికమంత్రిగారే "కొన్నిశాఖలలో ఎప్పుడో ౧౩౨౧ ఫ. లో నిర్ణయించిన జీతములుఇంకను అమలులోనున్నవి. ఆజీతములను ఆదాయపుపన్ను సూపర్ పన్ను చెల్లించవలసియుండు బ్రిటిషుఇండియాలో అమలులోనున్న జీతములతో పోల్చిచూచినచో చాలాహెచ్చైనవేయని అంతకంతకు ఎక్కువగ గ్రహించబడుచున్నది." అని నుడివియుండిరి. ఈవచనముపై ఏమిచర్యగైకొనబడునోయని చూచుచుంటిమి. కాని ఇంతవరకు ఏమియు జరుగలేదు. తుదకు ౧౩౪౭ ఫ. ఆయవ్యయనివేదనపత్రములోకూడ ఈముచ్చటకనపడకుండ తప్పించుకొని పోయినది.

క్రొత్తగా ప్రాజెక్టులుకట్టించిన ప్రాంతములలో పన్నుభారము దుస్సహాముగనున్నదనియు, ఎక్కువ ఔదార్యము చూపవలసిన అవసరముగలదనియు, కొన్ని తెలంగాణప్రాంతములలో కేవలు బావులీ భూములపై తరిభారాలు వసూలుచేయబడుట మానవలెననియు రైతుల ఘోషలు వినవచ్చుచున్నవి. వీటిని ఆదరించవలయుననిన, ఇంతకాలము ప్రభుత్వమునకు ఎక్కువద్రవ్యసహాయముకాని చేయక తప్పించుకొనుచున్న స్థితిమంతుల

పై కొంతభారముపెట్టక తప్పదు; ప్రభుత్వోద్యోగుల జీతములను సవరించి పెద్దజీతములను తగ్గించకతప్పదు. ఈవిషయములనుగురించి ఆలోచించుటకు మన ఆర్థికస్థితి బాగున్నదని ఆర్థికమంత్రికే సంతృప్తి కలుగుచున్న ఈకాలముకంటె మరియొక అనుకూలసమయము ముండబోదు.

—

ఐదవ ఆంధ్రమహాసభ,

షాద్ నగరం. (రైల్వేస్టేషన్)

౧౨,౧౩,౧౪ బహమన్, ౧౩౪౬ ఫ. (మార్గశిరశు॥ ౭-౯-౧౦) తేదులలో జరుగును.

అధ్యక్షుడు:

శ్రీయుతులు కొండా వేంకటరంగారెడ్డిగారు హైకోర్టువకీలు

ఈ తేదులలో ఐదవ మహిళాసభకూడా జరుగును.

ఆహ్వాన సంఘకార్యాలయము, షాద్ నగరం } వేంకట నారాయణరెడ్డి—అధ్యక్షులు, బూర్గుల వెంకటేశ్వరరావు—కార్యదర్శి.

ఖాస్గీమోటర్ల యజమానులతిప్పలు

—

రాజభవనమువద్ద అల్లరులు

హైద్రాబాదు, అజూరు ౧౯—

సికింద్రాబాదు—హైద్రాబాదులకు నడచు ఖాస్గీమోటర్ల రోడ్డమార్చబడుటచే వారు ప్రభుత్వమువారితో మనవిచేసుకొనవలెనని యత్నించుచుండిరి. కాని ఫలితము దక్కకుండెను. అయినప్పటికి మోటారుడ్రైవర్లు, యజమానులు ఆల్వాలలో ప్రధానామాత్యులగు మహారాజాబహద్దరుగారి వద్ద విన్నవించుకొనినతర్వాత అజూరు ౧౭వ తేది ౧౩౪౬ ఫ. రోజు కిరాయిటూరింగు కార్లయొక్క మరియు లారీలయొక్క మొత్తము డ్రైవర్లు, యజమానులగలసంఘ సుమారు ౭౦౦ మోటార్లతో సహా "షా ఉస్మాన్ జిందాబాద్" అను కేకలతో నిజాంప్రభువరేణ్యుని భవనమునకరిగిరి. ఈఅల్లరులగని నగరరక్షకశాఖాధ్యక్షుడగు నవాబు రహమతుల్లాఖాన్ జంగు బహాద్దరు, నవాబు జుల్ఫిఖార్ జంగ్ బహాద్దరు మరియు రక్షకశాఖోద్యోగులు పెక్కురు విచ్చేసియుండిరి. కానిస్టేబిలుల ప్రత్యేకదళము అనుమానా రావించిరి ఈఅధికారులు బహుయుక్తిగా డ్రైవరులను శాంతింపజేసిరి. వీరు అటచేసిన అందోళన అందరికిని భీతికొల్పునట్లుండెను. వీరుతమవెంట బట్టెములతీసికొనియే ఇంటి నుండి బయలుదేరియున్నారు.

సుమారు ౫ గంటలసమయము వీరిమెమో ప్రభువరేణ్యునికి చేరి, "మీమెమో మరియు ప్రభువరేణ్యుని అభిప్రాయము కొన్నిదినములలో పంపబడును మీ మెమో ఫలితమునకై ఈవారాంతమువరకు నిరీక్షించుచుండగలరు" అని ప్రత్యుత్తరమువచ్చెను. దీనిచేవచ్చినవారు ప్రభువరేణ్యుని దీవించుచు గృహోన్ముఖులైరి.

—

విరమించు

దక్కన్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క సభాసంఘాధ్యక్షుడుగానున్న నవాబు అగాయార్ జంగు బహద్దరుగారు తమఅధ్యక్షతను విరమించుకొనిరి.

—

వైశ్యస్వామికి అడిగినవరములు

—

౧౧ అజూరు ౧౩౪౬ ఫ. శుక్రవారం శ్రీవైశ్యసంఘముఖ్యల ఆహ్వానముపై పెంచాపురి పీఠాధిపతులగు గురుశ్రీ నారాయణ ఏకాంగిస్వాములవారు మూసారాంబాగ్ పేటనుండి హైదరాబాదునకువచ్చిరి నగరవైశ్యులువారిని రాజోచితగ్రంధతో మోటారులో ఊరేగింపుగతెచ్చి శ్రీవాసవి అంతసేయుల దేవాలయములో ప్రవేశింపజేసి శ్రీతాపూజాదికము వేసిరి భోనగిరి వైశ్యులుకొందరు వ్రాసిన సన్మానపత్రము చదువబడెను. అందుపై హైదరాబాదు నగరమందు వైశ్యులకు విద్యాసంస్థలు కావలెనని కోరబడెను దివాంజీగారు ఆశీరము పంచారా శ్రీప్రోమయనిరి.

—

న్యాయస్థానభవననిర్మాణములు

—

ను ఘ.వ. నిజాం ప్రభువుగారు ౪౯౦౦౦ వ్యయములు జేయుటకు న్యాయస్థాన భవననిర్మాణమునకు ౪౯౦౦౦ రూప్యములు కిష్టగిరి న్యాయస్థాన భవననిర్మాణమునకు ౪౦౦౦౦ రూప్యములు వికారాబాదు న్యాయస్థాన భవననిర్మాణమునకు వెచ్చింప ఆజ్ఞయొసగిరి

—

హైదరాబాదు పోలీసువశముచేయుట

—

౧౪ అజూరు, హైదరాబాదు:—

ను.ఘ.వ. నిజాంప్రభువుగారు అగ్నిమాపుయంత్రమును పోలీసుకమీషనరు వశము చేయుటకు మరియు హైదరాబాదులో నాల్గుకేంద్రములేర్పరచి వాటియందల్లప్పుడును పరికరము లయుక్తముగా అగ్నిమాపుయంత్రము సిద్ధముగనుంచుటకును ఆజ్ఞాపించినట్లు తెలియుచున్నది.

—

శాసనసభఎన్నిక

—

మౌల్వీ సయ్యదుమహమ్మదు పాషాగారిని నవాబు అలీఖుద్దీన్ గారిస్థానమున ౮ అబాన్ ౧౩౪౬ ఫ. నుండి ౫ అబాన్ ౧౩౪౮ ఫ. వరకు రెండు సంవత్సరములకుగాను శాసనసభలో సభ్యులుగ నియమింపగబడెను.

—

పోలీసు సూపరింటెండెంటులమార్పులు

—

అసాఫురకేతుగారు ఆర్నాల్డికి మెదక్ జిల్లాను పదినుండి కరీంనగరుకు, మహబూబ్నగర్ జిల్లాను మెదకునకు ... నారాయణరెడ్డిగారు మెదక్ జిల్లానుండి ... మహబూబ్నగరునకు మార్పుచేయబడిరి.

—

భూమ్యాదాయ శాఖోద్యోగుల పరీక్ష, ౧౩౪౬ ఫ.

భూమ్యాదాయ శాఖోద్యోగుల ౧౩౪౬ ఫ. పరీక్ష, బహమన్ ౧౩౪౬ [illegible] ౧౩౪౬ ఫ. (౫౬ నవంబర్ ౧౯౩౬ఇ.) నుండి ప్రారంభమగును. కావున షరీకులో హైద్రాబాదు తరుపున భాగము లను అజూరు మాసాంతమువరకు భూమ్యాదాయశాఖ కార్యదర్శి (మహాకమ మాత్తెమున్న మాల్గుజారి)కి గష్తీ నెం ౧౩౪౬ ఫ. నెం. [illegible] ప్రకారము అంపుకొనవలెను. గడువుతీరిన అనంతరము దరఖాస్తులు అంగీకరింపబడవు. భూమ్యాదాయ శాఖోద్యోగులు తమదరఖాస్తు లను తమకు సంబంధించిన సూబేదారుగారి ద్వారా నియమితఫీజుతోసహా పరీక్షకు ౩౦ దినములకుముందు భూమ్యాదాయశాఖకు చేరున ట్లు పంపవలెనని ప్రభుత్వ ప్రకటనశాఖవారు మాకు ప్రకటనకంపిరి.

ప్రాచీననాణెములు దొరకుట

హైద్రాబాదు, ౧౯ అజూర.— ముస్తయీదుపూర (హైద్రాబాదు) మాధ్యమిక పాఠశాలలో నొకకుండ బయల్పడినది. అందులో ఒహామనీకాలపు పాతకాలం [illegible] బహద్దరుషా ప్రభుత్వకాలమునాటి గర్జిష్ణా నాణెములును, పంచలోహపు ఒంకాయ-ఉంగరము లు, గొలుసులు మొదలగునవి గల్గిన కుండ పై పాఠశాలలో చింతచెట్టుక్రింద పాతిపెట్ట బడి యుండెనని యీ ప్రస్తుతము పైకగుపించె విద్యార్థులు [illegible] తనుగొని పాఠశాలాధికారులకు ఎరిగింప వారు భద్రపరచి యున్నారు.

శ్రీయుత మధుసూధనరెడ్డిగారి ఆగమనము

పెదకు పట్టణన్యాయస్థాన గౌరవన్యాయాధికారి శ్రీయుత పింగిలి వేంకటరామారెడ్డి గారి కుమారుడగు శ్రీయుత పింగిలి మధుసూధన రెడ్డిగారు అజూరు ౨౧వ తేదీ విలాయతునుండి హైద్రాబాదునకు విజయము చేసిరి. వీరి ఆట వారయూనివర్సిటీలోని మొత్తము డిగ్రీలను వీరు పొందియున్నారు. ఇదియునుగాక వీరు జర్మని మరియు ఇంగ్లాండునందు ఇంజనీరింగు విద్యకూడా నభ్యసించిరి.

కమ్మవిద్యార్థి వసతిగృహ నిర్మాణము నకు విరాళములు

చరా అజూరున్న ౧౩౪౬ ఫసలిమంగళవారమునాడు ఈసంఘనాయకులగు యప్పర్లవెంకటప్పయ్యావర్మగారు, రావిళ్ల శంకరయ్యవకీలుగారు మానికొండ వెంకటసుబ్బయ్యవకీలుగారు (కార్యదర్శి), శాఖమూరి వీరరాఘవయ్యచౌదరిగారు, వేమమున్న సువారు ఖమ్మంమండలములోని చిర్నోముల, జానకీపురం రాయన్నపేట మున్నగు గ్రామములలో, పర్యటనచేయుటవలన లభించిన విరాళముల వివరము—

రాయన్న పేట

పయిడిపల్లి శేషయ్య రు ౩౧౧౬, చిరుమామిళ్ల పమరయ్యచౌదరి రు. ౩౧౧౬, కొత్తపల్లి లయికాన్వాటి అప్పయ్యపేర పా॥ వెం॥ రామయ్యచౌదరి రు. ౨౫౦. చావాబుచ్చయ్య రు.౧౫౦, పయిడిపల్లి హనుమయ్యచౌదరి రు౧౫౧, చెరుకూరిగంగయ్య రు ౧౦౦. కర్నాటి కోటయ్య రు౧౦౦, తదితరులు (పల్లిపనేని పెద్దాధీనం చౌదరి రు.౨౫ సహా)ఒండీరూపాయలు ౧౦౦.

కలకోట

అపయిడిపల్లి నారాయణచౌదరి రు౧౧౧, యిడిపల్లి రాజయ్యచౌదరి రు ౧౧౦ పయిడిపల్లి చంద్రశేఖరచౌదరి రు౧౦౦, వాకిరెడ్డి సంజీవయ్య రు౧౦౧, పైడిపల్లి అప్పయ్య ఒండీలు రు౫౦.

జానకీపురము

పొట్లబండ్ల రఘుపతిరావు (చౌదరి) రు౩౦౦ అన్నగారి

సంతోషి వెంకటనరసయ్య, కొల్లి శంకరయ్య చౌదరి రు౧౧౦, ఊలక్ష్మయ్య మరాముకోటయ్య చౌదరి రు౧౫౦.

హిందూ మహాసభ

ఉత్తరాదిహిందూమహాసభలానకోటులో అఖిలభారతహిందూమహాసభ సమావేశమునాడు డాక్టరు కుర్తకోటి శంకరాచార్యులవారి అధ్యక్షతన ప్రారంభమయ్యె ను. అన్ని రాష్ట్రములనుండియు చాలమంది ప్రతినిధులును, ప్రేక్షకులునువచ్చిరి మాలవ్యాగారు జబ్బుచేతరాలేదు. అద్ సి. రామకరణ్ దాసుగారు తమస్వాగతోపన్యాసములో హిందూ మహాసభయొక్క ప్రస్తుతపూర్వోత్తరములను వివరించి అది హిందువుల రాజకీయహక్కులను సాధించుటకు ఏర్పడెనని చెప్పెను. హిందువుల సమస్యలను చర్చించుచు, శుద్ధి, హిందువుల దేహదార్ఢ్యవృద్ధి, హరిజనులఅభివృద్ధి, హిందూ స్త్రీరక్షణ, గోకులరక్షణ మున్నగువానినిగూర్చి చర్చించి, హిందువులు విశ్వాసముతోనుండి స్వయం సహాయమునే నమ్ముకొని యుండవలెననిరి.

గందరగోళము

లాహోరు హిందూమహాసభ కార్యనిర్వాహకులు సంయుక్తరాష్ట్ర హిందూ మహాసభయందు సభ్యులుగనున్నవారికి ప్రతినిధిటిక్కెట్లు నిరాకరించుటచే సభలో నేడు గందరగోళమయ్యెను. సంయుక్తరాష్ట్ర హిందూ మహాసభయందు సభ్యులుగనున్నవారికి ప్రతినిధిటిక్కెట్లు నిరాకరించుటచే సభలో నేడు గందరగోళమయ్యెను సంయుక్తరాష్ట్ర హిందూమహాసభ మాలవ్యాపండితునిచే అంగీకరింపబడినది. రాధాకాంత మాలవ్యాగారికిని మరియురికిని ప్రతినిధి టిక్కెట్లు నిరాకరించి, ప్రేక్షకులటిక్కెట్లు నీయబోగా మాలవ్యప్రభృతులు ఆగ్రహముతో వెడలిపోయిరి సభప్రారంభమగుపరికే ఒకమూల గందరగోళమారంభమై కుర్చీలువిసరుకొనుటను ప్రతినిధులు ఆయత్తపడిరి ఒకనికిముక్కుమీద గాయములుతగిలెను ఇంతలో పోలీసులు వచ్చి ముగ్గురినిఅరెస్టుచేసి, తరవాత వదలివేసిరి. ఈగందరగోళము జరిగినతర్వాత చాలమంది పోలీసులు ప్రతినిధులమధ్యను ప్రేక్షకులమధ్యను కూర్చుండిరి.

సనాతనులు లేచిపోవుట

ఇంతటితో సైవమ పూర్తికాంతి నెలకొనలేదాయె అధ్యక్షులవారి ఉపన్యాసములో హిందూమతమే హరిజనులు విశ్వమతములో చేరవచ్చునను అభిప్రాయము ఇష్టముకొని సనాతనులు కోపముతో సభనుండి లేచిపోయిరి. ఒకతెగనుండి ఇంకొకతెగలోనికి పోవచ్చునని చెప్పుట హిందూమహాసభ కార్యక్రమములో అంతర్భాగముకాదు. కనుక అట్టిప్రచారమును హిందూ మహాసభాధ్యక్షపీఠమునుండి చేయుటఏంత మాత్రముతగదని వారొక బహిరంగ ప్రకటనలో తమ యాక్షేపణను వెల్లడిచేసిరి. ఈ సనాతనులు మహాసభప్రారంభమునకుపూర్వమే కొన్నిగంటలసేపు కుర్తకోటివారితో తమఆక్షేపణలను తెలిపి ఆక్షేపణీయభాగములను అధ్యక్షోపన్యాసమునుండి తీసివేయవలెనని కోరిరి. కాని కుర్తకోటిగారుతమనిశ్చితాభిప్రాయములనుచెప్పకుండ దాచుకొనుటకంటె మహాసభాధ్యక్షపీఠమును వదలుటయే తమకిష్టమని చెప్పిరట.

పెదవీరపల్లి

అళ్ల అచ్చయ్య రు౫౦ యువమద్ది పాపయ్య చౌదరి రు౭౫, ఊలక్ష్మినరసయ్యచౌదరి రు౭౫.

చిర్నోముల

చావా లక్ష్మయ్యకుమారులు లింగయ్యచౌదరిరు ౭౫.

(ఇదివరకు వాగ్దానములుచేసిన విరాళములు చ ౩౦ అబాన ౧౩౪౬ ఫసలి గోలకొండ పత్రికలో ప్రకటింపబడినది.)

పయివిరాళములను వాగ్దానములు ఒసగినారు. వీరియౌదార్యమునకు మే మెంతయు కృతజ్ఞులమైయున్నాము. మరియు కమ్మసోదరులందరు. ఈవిధవిద్యార్థి వసతిగృహనిర్మాణమునకు భూరివిరాళములనిచ్చి మాకనేకవిధముల సహాయపడుదురనియు నమ్ముచున్నారము.

కమ్మవిద్యార్థి సహాయ సంఘము ఖమ్మంమెట్టు ౧౧-౧-౧౩౪౬	}	ఇట్లు చావా వెంకట కోటయ్య చౌదరి సహ కార్యదర్శి.

సనాతనుల పోటీసభ

సభనుండి లేచిపోయిన సనాతనులు మరుసటిరోజు ఒక ప్రకటనచేసిరి అందుతమకుకుర్తకోటిగారియందు విశ్వాసము లేదనియు కొత్తరమందలి శారదాపీఠ జగద్గురు శంకరాచార్యగారి ఆధ్యక్షతన క్రొత్తహిందూమహాసభ స్థాపింపవలెననియు తెల్పుచున్నారు. సనాతనధర్మ ప్రతినిధి సభవారు కుర్తకోటిగారి ఉపన్యాసములోనిభావములు హిందువులలో నూటికి ౯౦ మందికంటె ఎక్కువగానుండు సనాతనుల అభిప్రాయముల ను ప్రకటించుమను తీర్మానము చేసిరి.

ముసల్మానుల జాతీయతకు నిదర్శనము

"పోయిన రెండేండ్లలో భారతశాసనసభయందు అసెంబ్లీలో ౪౨ సార్లుముసల్మానులు కాంగ్రెసుపక్షముతో కలిసిఓట్లనిచ్చిరి. ౩౫ మంది ముసల్మానుసభ్యులలో ౨౫మందిఎన్నడుగాని కాంగ్రెసు ప్రతిపాదనల ప్రతికూలముగా ఓటు చేయలేదు ఈఐక్యత ప్రభుత్వమునకు భీతి కలిగించినది" అని నాగపూరు టౌనుహాలులో ౧౯ అక్టోబరునాడుజరిగిన బహిరంగసభలో బూలాభాయిదేశాయిగారు ఉపన్యసించి చెప్పిరి.

లక్ష్మీ యిన్స్యూరెన్సు

కంపెనీ లిమిటెడ్

కీ. శే. పండిత మోతీలాల్ నెహ్రూ, లాలాలజపతిరాయ్

గారలచే స్థాపితము

Lakshmi Building, Bombay

1· మొత్తము వ్యాపారము 60000000 మించినది
2· షేర్ ఖరీదు 1700
3· భీమా నిధి 8000000

కమీషనుమీద అనుభవముగల ఏజంట్లు కావలెను.

వివరములకు యీక్రింది వారికి వ్రాయుడు.—

ఆర్గనైజరు229 గన్ఫౌండ్రి, హైదరాబాదు-దక్కన్

Secretary, Lakshmi Insurance Co., Ltd., Fort, Bombay.

హైదరాబాదు స్త్రీల మహాసభ

దశమ సమావేశము

ఇది పురమందిరములో శుక్రవారము ౩౦ అక్టోబరునాడు మధ్యాహ్నము ౩ గం.లకు జరుగును. యువరాణి దుర్రేశ్వరుగారు అధ్యక్షత వహింతురు విద్య, శిశుపోషణము మున్నగు విషయములపై తీర్మానములు చేయబడును. స్త్రీలందరు రా ప్రార్థితులు.

దక్కన్ ఆయుర్వేద కళాశాల

౨౩-౧౦-౩౬వ తేదీనాడు పై కళాశాల యొక్క మేనేజింగు కమిటీవారు సమావేశమై కొన్ని అత్యవసరసమస్యలను చర్చించిరి—

౧ విద్యాలయమునకై కార్యదర్శిచే ప్రవేశపెట్టబడిన నిబంధనలనుఅంగీకరించుచు తీర్మానించిరి—

౨ పైమేనేజింగుకమిటీకి వైద్యభూషణ, శ్రీయుత దంగారావుగారిని ఉపాధ్యక్షులనుగా ఎన్నుకొనిరి—

౩ శ్రీయుత సురవరం ప్రతాపరెడ్డి, బి-ఎ-,బి-ఎల్ గారిని విద్యాలయమునకు గౌరవాధ్యక్షులనుగాను ఎన్నుకొనిరి.

కొన్ని అనివార్యకారణములచే కవిరాజకేశవ్లభ డి ఎ వి గారు విద్యాలయ ప్రధానాధ్యాపకులుగ నుండుట కంగీకరించనందున వారిస్థాన ప్రధానాధ్యాపకులు (Principal) శ్రీమాన్ డా పి బి ఎ ఆచార్య ఆయుర్వేదభిషక్ ఎ-వి-ఎ-వి గారిని నియమించిరి. (వీరుశాస్త్ర ద్రవ్యగుణములను బోధింతురు)

ఉపాధ్యాయవర్గము

డా॥ కె-నరసింహమూర్తి L M P గారు (శారీరశాస్త్రమును)

వైద్యవిద్వాన్ కె సుబ్రహ్మణ్యశాస్త్రి ఆయుర్వేదాచార్య ఎ-ఆర్-ఎ-వీగారు (రసతంత్రశాస్త్రము)

వైద్యభాస్కర వైద్యరాజ, పి-వి వరదాచార్యులుగారు [ఆరోగ్యశాస్త్రమును]సంస్కృతమును బోధింతురు—

కె-సత్యనారాయణమూర్తిగారు ఆయుర్వేదవిశారద వైద్యవిద్వాన్—

దక్కన్ ఆయుర్వేద కళాశాల ప్రారంభోత్సవము

౨౫-౧౦-౩౬ వ తేదీ ఆదివారం సాయంకాలమునాడు "వ్యాంపల్లి"మూర్తి మెడికల్ హాల్" నందు "దక్కన్ఆయుర్వేద కళాశాల శ్రీయుత సురవరం ప్రతాపరెడ్డి, బి ఎ ,బి ఎల్.గారిచే తెరువబడెను.

ప్రథమమున అధ్యక్షులకును,ఆహ్వానింపబడిన అతిథులకును ఉపాహారములు చేసిన తా

...లయులనిచ్చి సత్కరించిరి. సభ్యులకు ప్రముఖులు చాలమంది ఆహ్వానింపబడిరి. శ్రీయుత అక్కినేపల్లి జానకిరామారావుగారు జాగీర్దారు వకీలు, మొదలగువారు ఆహ్వానింపబడిరి.

ప్రారంభమున విద్యాలయసంఘాధ్యక్షులగు డా. కె. నరసింహారావు ఎల్ ఎమ్ పి గారు సంఘము యొక్క పరిస్థితులను, విద్యాలయముయొక్క ఆవశ్యకతను మొదలగు విషయములతో ఆహ్వానోపన్యాసమును వినిపించి శ్రీయుత ప్రతాపరెడ్డిగారిని ప్రారంభింపవలసినదిగా కోరిరి తరువాత అప్పుడు అధ్యక్షులు సుమారు ముప్పదియైదు నిమిషములు, నేటి విజయదశమి పండుగ విషయమై పౌరాణిక, ఆధునిక వ్యాఖ్యాభిప్రాయములను వివరించి అట్టిపండుగనాడు ప్రారంభింపబడిన ఈ కళాశాల అన్నివిధముల అభివృద్ధినందునని ఆశించుచున్నామనియు ఆయుర్వేదశాస్త్రము ఇతరదేశములలోను, జర్మనీయులు ఈశాస్త్రమునకెట్టి గౌరవము నిచ్చినదియు, భారతచక్రవర్తులలో ఎవరెవరికాలములలో ఎట్లెట్లుపోషింపబడినదియు అట్టిచికిత్సాశాస్త్రము నేటికాలమున అరేబియాలో ఖలీఫాయైయుండినవారున హరూన్ రషీద్, అనువారికి అక్కడి వైద్యులు బాగుచేయజాలనివ్యాధిని మంకుడను బ్రాహ్మణుడు బాగుచేయ ఖలీఫా సంతోషించి తనరాజధానిలోని వైద్యకశాలకు వానిని ముఖ్యాధ్యక్షునిగా చేసి అతనిచేత ఆయుర్వేదశాస్త్రమునందలి ముఖ్యగ్రంథములను అరబ్బీభాషలోని కనువాదము చేయించి ప్రచారము చేయించిరి

విజయనగర సామ్రాజ్యకాలములో అరేబియా పర్షియా దేశములలోని విద్యార్థులు విజయనగరములోని వైద్యకళాశాలలో విద్యాభ్యాసము చేయుటకు వచ్చుచుండినట్లు ఆకాలపు చరిత్రకారులు వ్రాసియున్నారు

ఎట్టిస్థితియందున్నదియు, ఆయుర్వేద అలోపతీలయొక్క భేదములను ఆయుర్వేద శాస్త్రమునందు చెప్పబడిన మూలికలే రూపముమార్చి నూతనలాటిన్ పేర్లతో విదేశీయులు ఎట్లువ్యాపారలాభమును పొందుచున్నదియు వివరించిరి. పూర్వకాలమున కొందరుపెద్దలను ఏవిధముగను ఇతరదేశవైద్యులచేతను చికిత్సింపబడజాలక విడువబడినట్టియు అతిప్రమాదకరమైనట్టియు వ్యాధులు ఆయుర్వేదఔషధములతో నెట్లుచికిత్సింపబడి నిర్మూలమైనవో వచించిరి నూతనముగా గావింపబడు పరిశోధనలను తృణీకరింపక వాటివిశేషమును వైద్యులెల్లరును అంగీకరించి తీరవలెననియును చెప్పిరి. శాస్త్రము, కళ, అనుభవము తెలియని వైద్యుల చికిత్సవలనకలుగు ప్రమాదములను వివరించి ప్రతివైద్యుడును వైద్యశాస్త్రమునందు ప్రవీణతను, చికిత్సయందు పరిచయ అనుభవమును సంపాదింపవలెననియు బోధించిరి. ఇట్లే అనేకముఖ్యవిషయములతో గంభీరముగనుపన్యసించి కళాశాలను తెరచిరి. తరువాత నే వైద్యభాస్కర పండిత పి వి నరసాచార్యులు ఆసక్తులైవచ్చియున్న విద్యార్థులకు పాఠమును ప్రారంభించి ధన్వంతరియొక్క అవతారమును గురించిచెప్పిరి. ఒక్కశ్లోకమునకు ప్రతి పదార్థ వ్యాఖ్యానతాత్పర్యములు చెప్పి విరమించిరి. తరువాత శ్రీయుత ఆర్.వి. [illegible] గారు [illegible] అధ్యక్షులకు [illegible] సభవారి ధన్యవాదముల [illegible].

తరువాత [illegible] (కార్యదర్శి)గారు [illegible] (౨౦-౧౦-౩౬) మధ్యాహ్నం ౫ గం. [illegible] శ్రీ [illegible] ఆయుర్వేదాశ్రమము [illegible] "[illegible]" అనువిషయముపై [illegible] సమావేశము జరుగును డా. బి. బి. ఎ. ఆచార్య, ఆయుర్వేదభిషక్ ఎ బి ఎస్. (ఎ) కె సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎ.ఆర్ ఎ,సి. ఆయుర్వేదాచార్య గార్లుపన్యసింతురనియు ప్రకటించి ఎల్లరిని కోరిరి

కార్యదర్శిగారు అధ్యక్షులకును, సభ్యులకును సంగీతపాఠకులకును టీపార్టీనిచ్చి ఎల్లరను గౌరవించినందుకు డా. కె. నరసింహారావుగారికి కృతజ్ఞతాభివందనములర్పించి సభనుముగించిరి మంగళముతో సభముగిసెను



(టేబిల్, కాన్సోల్ మరియు బ్యాటరీనమూనాల)

రేడియోలను ప్రత్యేక తగ్గింపు ధరలలో

కొనుటకు యిదియే:

అపూర్వ తరుణము

పాపులర్ రేడియో కంపెనీ

ఆబిద్ రోడ్డు — హైదరాబాద్ - దక్కన్



గుణమును పోల్చుడు

GUINEA GOLD QUALITY MAGNUMS

అవి ఆగ్డెనువి

50 సిగరెట్లుగల టిన్ను వెల హాలీ ఆరు అణాలు

10 సిగరెట్లుగల పెట్టెవెల హాలీ పనిమిది పైసలు

GG/27



బిడ్డల

లివర్ అండ్ స్ప్లీన్

వ్యాధులను

గాకుండ జేయుటకు

పండిత

డి. గోపాలాచార్యులవారి

బాలభాస్కర

ఒక్కటియే యని

ఆంగ్ల, ఆయుర్వేద వైద్యులవల్ల నిర్ధారణ చేయబడినది.

లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, జ్వరము, వాంతులు, ఒండ్లు దేహము పచ్చనగుట, అజీర్ణ విరేచనములు, దగ్గు మున్నగు దుర్గుణములను పోగొట్టి ఆరోగ్యవంతులుగ జేయును

బాలభాస్కర

లివర్ అండ్ స్ప్లీన్

వ్యాధులకు సిద్ధౌషధము

ఆయుర్వేదాశ్రమము

151 గోవిందప్ప నాయక్ వీధి

పోష్టుమార్కు 287 మద్రాసు.

ఏజంట్లు.—

రామకృష్ణస్టోర్సు—సికింద్రాబాదు

భగవాన్ మెడికల్ స్టోర్సు సికింద్రాబాదు

కింగ్ అండు కో—అఫ్జల్ గంజ్

హైదరాబాదు



క్యాస్టోఫీన్: క్యాస్టర్ ఆయిల్ చాకొలేట్సు

ఆముదము త్రాగునప్పుడు పిల్లలకు ఎంతదుఃఖము కలుగును! ఇకముందు పిల్లలకుఆముదము ఇయ్యవలసిన పనిలేదు. ఏలయనగా శాస్త్రజ్ఞులు ఆముదమునకు బదులుగా "క్యాస్టోఫీన్ క్యాస్టర్ ఆయిల్ చాకొలెట్సు" అను పేరుగల ఒక శ్రేష్ఠమైన పదార్థమును సిద్ధముచేసియున్నారు.

నమ్మకమైన వీటిని పుచ్చుకొనుట మిఠాయివలె రుచ్యముగానుండును, సౌమ్యముగా నుండియు, సంపూర్ణముగు గుణమును ఇచ్చునని డాక్టరులు, నర్సులు దీనిని వాడుచున్నారు: ఇవి చిన్నపిల్లలకు ఎట్లో పెద్దవారికికూడ అట్లే లాభప్రదములు. ఎప్పుడును ఒకసీసా దగ్గర ఉంచుకొనవలెను.

CASTOPHENE
CASTOR OIL CHOCOLATES

మీ శిరోజములను వృద్ధిచేయుటకు

కామినియా ఆయిల్ (రిజిస్టర్డు)

ఇదితప్పక బట్టతలను బాగు చేయును. వెంట్రుకలు రాలిపోవుటను, అకాలమున నెరయుటను తప్పక నిలుపును. చుండును మాన్పి తలచర్మమును శుభ్రపరచి వెంట్రుకలను బాగుగ పెంచును. ఇంతేగాక దీనియొక్క సువాసన మనస్సునకు మిక్కిలి ఆహ్లాదమును కలిగించును. వెల సీసా 1 కి 1 రూపాయి. 3 సీసాలవెల రు. 2-10-0 ఖర్చులు ప్రత్యేకము. కోరినవారికి శాంపిల్ ఉచితము.

సువాసన ద్రవములలో రాజు

ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)

ఇది సమ్మోహనము కలుగజేయు సువాసన నిచ్చునట్టి ప్రీతికరములగు కోమలకుసుమములనుండి తీయబడినది. అందువలన ఒకచుక్క ఉద్యానవనమునందలి వేలకొలది అప్పుడేకోసిన పూలనుండి వచ్చు మనోల్లాసకరమైన సౌరభమును వెదజల్లును. పోస్టేజికొరకు 2అణాల పోస్టుబిళ్లల పంపినచో సాంపిల్ ఉచితము.

¼ ఔన్సుసీసా 1 కి 1-4-0; ఒక డ్రాముసీసా 1 కి అణాలు 12. వి. పి. చార్జీలు ప్రత్యేకము.

సోల్ ఏజంట్లు:—

ది ఆంగ్లో ఇండియన్ డ్రగ్ & కెమికల్ కంపెని,

285, జుమ్మామసీదు. బొంబాయి

— మనోహర్ టాకీసు —
స్టేషన్ రోడ్డు సికింద్రాబాదు

దృశ్యౌచిత్యముకొనియాడబడినది
భయానకరణదృశ్యమున శ్లాఘింపబడినది
అసాధారణప్రదర్శనా కౌశల్యమున కీర్తింపబడినది

వీర అభిమన్యు

చిత్రకళాపరిపూర్ణమైన మొదటి తెలుగుటాకీ

పాత్రధారులు: పులిపాక వేంకటేశ్వర్లు
కమలాబాయి
వెంగళ్రాజు నాగభూషణరావు B.A.L.T.
మంత్రవాది వెంకటజోగారావు
పంద్యారం వేంకటేశ్వర్లు

సాగర్ స్టూడియో బొంబాయిలో తయారుచేయబడినది.

పి. డి. అమీన్ గారిచే నిర్వహింపబడినది.

చెరువు శివరామశాస్త్రి మొదలగు యింకా ప్రసిద్ధాంధ్రులచే ప్రశంసింపబడినది బుధవారము 24 వ అక్టోబరు 1936 దినమున ఒకేసమయమున 4గొప్పపట్టణములలో జరుగుచున్నది.

1. సెలెక్టుటాకీసు విశాఖపట్టణము 3. సినిమాన్యూపిక్చర్ ... వాడ
2. సాగర్ టాకీసు బెంగుళూరు 4. మనోహర్ టాకీసు సికింద్రాబాదు

వేలకొలది రథ, తురగ, పదాతులను గొప్పలు, ఉపయోగింపబడిన హస్తప్రయాసలతో ... తయారుచేయబడిన మొదటి ...

బుక్కింగు కొరకు — **సెలెక్టు పిక్చర్సు సర్క్యూట్,**
గాంధీనగర్, బెంగుళూరు. అన్వయించును.

వేలకొలదిమైళ్ల దూరపు సమాచారములు తెలిసికొనుట

ఆఫ్రికా దేశీయుల శక్తి

ఆఫ్రికాలో దేశీయులకు టెలిగ్రాము గాని, టెలిఫోనుగాని, రేడియోగాని వార్తాపత్రికగాని లేకయే వేలకొలదిమైళ్లదూరపు సమాచారములను తెలిసికొనుశక్తి గలదని ఆదేశమందు దక్షిణ మెడిషియాలో ఆఫ్రికాదేశీయుల నూపరింటెండెంటుగు డబ్ల్యు ఆర్. బెంజీస్ గారు సెలవులో లండనునకువచ్చినపుడు ప్రకటించిరి. పై సాధనములు లేకపోవుటయటుంచి వాటిద్వారా విషయములు తెలిసికొనుటకంటె ఎక్కువ త్వరగా ఉత్తిపువక్తిచేతనే ఆఫ్రికాదేశీయులుదూరసమాచారములను కనుగొనుచుందురట.

ఒకసారి వేయిమైళ్లదూరమున జాలు తిరుగుబాటు జరుగుచున్నట్లు బెంజీసుగారి సర్వెంటు (ఇతడుఆఫ్రికాదేశీయుడే) ఒకటెలిగ్రాము తెచ్చియిచ్చెను–టెలిగ్రాము చేరుటకు రెండురోజులుపట్టెను. విషయముచెప్పి అందరిని జాగ్రత్తగనుండవలసినదిగ హెచ్చరించవలెనని బెంజీసుగారనిరి. సార్జెంటు అదంతయు అనవసరమనియు, ఆసంగతి ఇదివరకె అందరికిని తెలియునని యు చెప్పెను. జాలూలు అంతకుముందురోజే ఓడినట్లుగూడ చెప్పెను. తర్వాత ఎన్నోరోజులకు ఓడినదినిజమేనను వార్త చేరెను.

ఇంకొకసారి బెంజీసుగారు సింహములను పట్టుకొనుటకై జననివాసులులేని ఒక చోటికి పోయిరి. పోవునపుడు ఎవరికిని చెప్పియుండలేదు. కాని తామతిరిగివచ్చునప్పటికే అతనిఉద్యోగులకందరికిని వారిజాడాసమాచారము సంపూర్ణముగాను సరిగాను తెలిసియుండలేదు.

పాలస్తీనుకు నిజాం గారి విరాళము

అయిదు వేల పౌనులు

“జెరుసలమునందున్న మానిటేఖరి, అరబ్బిపత్రికలు పాలస్తీనుయొక్క గ్రాండ్ ముఫ్తీగారికిని భారతదేశమందు సర్ మహమ్మదుయాకూబ్ మున్నగు ముసల్మాను నాయకులకును జరిగిన ఉత్తరప్రత్యుత్తరములను సంపూర్ణముగ ప్రకటించుచున్నట్లు చెప్పుచున్నాడు.” అని పత్రిక ప్రకటించుచు ఇట్లు వ్రాసినది. “ఈ పత్రికలు హైదరాబాదు సంస్థానాధిపతియగు మ.ఘ.వ. నిజాంప్రభువుగారు పాలస్తీనుఅవసరములకై ౫౦౦౦ పౌనులనిచ్చిరని చెప్పుచున్నవి. గ్రాండ్ ముఫ్తీ అరబ్బులనాయకుడు. అతనిని పాలస్తీనునుండి వెడలగొట్టించుటకై యూదులపత్రికలు చాలతీవ్ర ప్రచారము చేయుచున్నవి. కాబట్టి భారతీయ ముసల్మాను నాయకులు అతనితో జరుపుచున్న ఉత్తరప్రత్యుత్తరముల రహస్యమేమో తెలిసికొనుటకు ఎవరుగాని కుతూహల పడుచుండగలరు.”

క్షౌరము ద్వారా నగలు

ఒకదొంగయొక్క తెలివి

బొంబాయిలో ఒకదొంగ మంగలివానివద్దకుపోయి క్షౌరము చేయించుకొని, తాను దొంగిలించితెచ్చిన ఒక బంగారుముక్క నిచ్చెను. మంగలివానివద్ద నగదులేనందున అక్షౌరము చేయించుకొనినవాడు మంగలివాని చిన్నకొడుకును వెంటబెట్టుకొనిపోయి పైసలుఆతని చేతికిచ్చి పంపుదవని చెప్పెను. అతడు ఆబాలునిఒకనగలవర్తకునివద్దకు తీసికొనిపోయి చూపించుకొనవచ్చునని చెప్పెను.

భారత దేశములో యుద్ధ సన్నాహములు

కరాచిలో సైనికాధికారులు యుద్ధసమయములందు విషవాయువుల దెబ్బనుండి సంరక్షించుకొనుట ఎట్లుఅను విషయమై ఉపన్యాసములను చెప్పించిరి. ఈఉపన్యాసములను గూర్చి వ్యాఖ్యానము చేయుచు “హితవాద”అనుపత్రిక ఇట్లు వ్రాసినది “సైనికులకు విషవాయుప్రయోగములనుండి ఆత్మసంరక్షణము చేసికొను విధము నేర్పబడుచుండుటచే సైనికాధికారులకు ఎప్పుడో ఇట్లుండగా యుద్ధము సంభవించగలదని తోచుచున్నట్లు సూచితమగుచున్నది.

కరాచినగరము భారతదేశముయొక్క పడమటిసముద్రములో విమాన మార్గమున నున్నది. అందుచే విమానములనుండి విషవాయుపూరితములగు బాంబులువేయబడినచో మొదట కరాచికిదెబ్బతగులును. కాబట్టి సైనికేతరులనుగూడ విషవాయువులనుండి సంరక్షించుకొను విధమునుగూర్చి ఈఒసగబడిన ఉపన్యాసములనువినుటకై పిలుచుట, ఇంకను ఎంతో అర్థవంతము. ఇంగ్లాండులో ప్రతిబూరోలో నివసించు సైనికేతరజనమునకు విషవాయువులనుండి ఆత్మ సంరక్షణ చేసికొనువిధము నేర్పబడుచున్నది.

ఈలోగా తనకొడుకు ఎంతసేపటికిని రానందున మంగలివానికి అనుమానకలిగి వెతకపోగెను. తుదకు బాలుడు పైజెప్పినవగల వర్తకులదుకాణములో నేనుండెను. మంగలివాడు తనపిల్లవానిని తనకువదలుపెట్టవలసినదనెను. కాని నగలవర్తకుడు నిరాకరించెను. అందుపై ఈ విషయము పోలీసువారలకు తెలియబరచ బడెను. వారలు ఎట్లో తుదకు నెమ్మదిగా పరిష్కరించిరి. కాని నగలదొంగ చిక్కలేగదా?

కలరా కలరా కలరా

భయములేదు. భీతిజెందకుడు.

కలరాకు దివ్యౌషధము

విక్టర్ డ్రాప్స్ మిమ్ము కాపాడగలదు.

గ్రహణి, అతిసారము, కలరా రక్తవిరేచనములు, కడుపునొప్పిగనులు అజీర్ణము వాంతిభేదులు మొదలగువాటిని తప్పక కుదుర్చును. రెండు మూడు మోతాదులు పుచ్చుకొనినచో కలరావలన కలుగు వాంతిభేదులుకట్టుకొనును. అనేకులు మావిక్టర్ డ్రాప్సును ఉపయోగించి ప్రాణముల కాపాడుకొని యోగ్యతాపత్రముల నొసగియున్నారు. కలరావ్యాధులకు వాడబడుచుండు ఔషధములలోకెల్ల మావిక్టర్ డ్రాప్స్ ప్రశస్తమైనదని డాక్టరులు పొగడియున్నారు మరియు అన్ని వయసులవారికి నిర్భయముగా వాడవచ్చును.

సోల్ యెజంట్లు: విక్టర్ అండు కో

పెద్దగడియారం హైద్రాబాద్ దక్కన్

దవాఖాన, విక్టర్ అండుకో

సుల్తానుబజారు

భగవాన్‌లాల్ నారాయణ్ జీ

అత్తరు వ్యాపారులు

మచ్లీకమాన్, హైద్రాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు, అగరుబత్తీలు, కుంకుమపూవు, చాయపత్తీలు జర్దా మొదలగునవి అమ్మబడును.

అభివృద్ధి గమనింపుడు!

భీమా కాబడిన మొత్తముమించును.	రు. 1,50,00,000
చెల్లించబడిన క్లెయిములు	రు. 15,00,000
ఆస్తి మొత్తము	రు. 11,00,000
భీమా నిధి	రు. 8,౭9,695
పాలీసీ ప్రీమియము రాబడి	రు. 5,00,000
గవర్నమెంటు హామీ	రు. 2,00,000

ఆపదాంధకారములో

“వీనస్”

జ్యోతిర్లత

అనేక

కుటుంబములకు

ఆధారపడినది.

వీనస్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్డాఫీసు సికింద్రాబాదు

స్థాపితము 1920

5

ప్రధాన

విషయములు

1. తక్కువ ప్రీమియం రేట్లు.
2. సురక్షితమైన పోలసీ నిబంధనలు
3. ధారాళమైన సరెండరు సొమ్ములు
4. క్లెయిము మొత్తములశీఘ్ర పరిష్కారము
5. భార్యాభర్తలజాయంటు జీవితభీమానదుపాయములు

బ్రాంచి- కె. యి. యం. హాస్పటల్ ఎదుట శికింద్రాబాద్.

సంస్థానాధిపతుల చింతాక్రాంతములు

[illegible]

దేశీయ రాజ్య ప్రజల ముట్టడించుట (?)

[illegible]

బొబ్బిలి సంస్థానాధిపతి గారికి (?)

[illegible]

ఇరాకులో కూడ ముస్లిమ్ ఉద్యమము

[illegible]

ఫెడరేషనువల్ల సంస్థానముల స్వాతంత్ర్యము పోవును

[illegible]

ప్రాచీన హిందూ వైశాల్యము

[illegible]

జీ. రఘునాథ్‌మల్, బ్యాంకర్

బ్రాంచీలు:- హెడ్ ఆఫీసు చాదర్ ఘాట్ రెసిడెన్సీ నెం. ౫౪

పత్తర్ ఘట్టి " " ౫౯౯

సికింద్రాబాదు " " ౯౧౧

ఏజంట్లు, మెసర్స్-కోనార్ అండ్ సన్సు ఇన్సూ-రెన్సు కంపెనీ,

అమెరికా ఎక్స్‌ప్రెస్ కంపెనీలకు కరెస్పాండెంట్లు, ఏజంట్లు,

ఏజన్సీలు:- లండను, మద్రాసు, బొంబాయి, కలకత్తా, సిమ్లా, ఢిల్లీ, ఆగ్రా, ...

అలీఘడ్, అహ్మదాబాదు, కాన్పూరు, కరాచి, సూరత్, పూనా, అహమదాబాదు

బనారస్, బెంగుళూరు మొదలగునవి.

[illegible]

ఇండో-బామ్ Indo Balm

తలనొప్పి, పడిశము, మొదలగు వాటికి పనిచేయును. ... మూలఘ్నముగ పనిచేయును.

ఒక్కొక్క డబ్బి రు0-8-0 పోస్టేజీకలిపి రు1-8-0

అన్నిచోట్ల దొరుకును

కరీక్ బ్రదర్సు గిర్గాం బొంబాయి ౪

ఏజంట్లు, ...

స్త్రీల సంపూర్ణ స్వేచ్ఛ మిథ్యాప్రలాపములు

సంగ్రామసింహ గారు

[illegible]

(ప్రకృతిలో పురుషునికి ...) [illegible]

[illegible]

"501 సబ్బుతో ఖద్దరు ఉతికిచూచారా?"

501 సబ్బు

వస్త్రములను, బట్టలను, పనిని ప్రొమప్తు చేయును.

"అది బట్టలను చాల మృదువుగాను శుభ్రముగాను చేస్తుందండీ"

టాటా ఆయిల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్. తాతాపురం ఇండియా

ఆంధ్రపత్రిక

ఆంధ్ర (వార) పత్రిక — భారతి (మాసపత్రిక)

ఈ పత్రికలు చందాదారులకు సక్రమముగా చేరుటకై, ... నుండి క్రొత్త పద్ధతులను ఏర్పాటుచేసి యున్నాము. హైదరాబాదు ... పట్టణము లలో పత్రికలు పలయుభాయ ... ప్రాయ ప్రార్థితులు

"ఆంధ్రపత్రిక" ఏజన్సీ

నెం. [illegible]

ది దక్కను అన్ష్యూరెన్సు

కంపెనీ, లిమిటెడ్. [బె జ వా డ.]

నాలుగేండ్లలో కంపెనీ అభివృద్ధి

అమలులోనున్న వ్యాపారము	రూ.	**14,00,000**
వార్షిక ప్రీమియం ఆదాయము	"	**55,000**
ఆస్తి	"	ఒక లక్షకు పైగా
గవర్నమెంటు సెక్యూరిటీలు	"	**75,700**

స్త్రీపురుషులకు యొకటే కిస్తు

పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

శీలంశెట్టి గోవర్ధనరావు, బి. ఏ. బెజవాడ
మేనేజింగు డైరెక్టరు

నందూరి వేంకట కృష్ణమాచార్యులు, బి. ఏ.
1488, స్టేషనురోడ్డు, హైదరాబాదు (దక్కన్).

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

అమెరికన్, గుండీఫర్, అమృతసర్. ఫర్‌టోపీలు వగైరా
తయారుగా దొరకును.

చిన్నబిడ్డలకు నెలరోజుల మొదలు నాల్గు సంగల వరకు
అమెరికన్ శిల్కు, ఫ్రాకులు అనేక రంగులు చిక్కును.
స్త్రీల జంపర్లు సిల్కువి దొరకగలవు.

రిజిష్టరు నెం. 3౨౭ **యిందర్‌మల్ బిల్డింగు**

- షాహెరాహా ఉస్మాని, కోఠిబస్సుస్టాండు హైదరాబాదు.

నోటు:—ఆర్డరుపైన ౨౪ గంటలలో తయారుచేసి యివ్వగలము.

డోంగ్రే

బాలామృతము

అనగా నేమి?

(1) అది పసిపిల్లలకు గొప్ప బలవర్ధకౌషధము.
(2) అది బిడ్డలయెముకలు పెరుగుటకు కావలయు పదార్థములను యిచ్చును.
(3) అది చాల బలహీనముగా యెండిపోయిన బిడ్డలను బలవంతులుగా చేయును.
(4) బిడ్డలకు పండ్లువచ్చుటయందు తోడ్పడును.

కె. టి. డోంగ్రే అండ్ కో గిర్‌గాం-బొంబాయి.

బిడ్డల

లివరు అండ్ స్ప్లీన్ వ్యాధులకు

లివర్ క్యూర్

వాడుడు. ఇది అమోఘమైన చికిత్స.

డాక్టరు జమ్మి వేంకటరమణయ్య
లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు,
మైలాపూరు, మద్రాసు.

ఏజంట్లు
డి. శివశంకర్ & కో,
సికందరాబాదు.

సీబాబుని ఎగ్స్పెసిఫిక్

అనగా

గుర్రపుమార్కు జ్వరౌషధము

మలేరియా ఇన్ఫ్లుయెంజా

సీబాబుని ఎగ్ స్పెసిఫిక్ చాల అద్భుతములు చేయుచున్నదని వాడిన వారందరు ప్రమాణములు చెప్పుచున్నారు.
బి. జె. షాక్
లోకో డిపార్టుమెంటు
A. A. B. Rly Assam

మలేరియా ఇతర జ్వరములకు ౪౦ సంవత్సరములనుండి పేరుపొందిన ఔషధము
నకిలీలనుచూచి మోసపోకుడు

మాన్యుడెక్ సన్సు అండు కంపెనీ
క్యాలిస్థైడ్ కెమిస్టు, బొంబాయి ౨

"జనమాతృభూమి దానము చే నిజాం రాష్ట్రీయుని ఏమనవలెను? ఆతనిని పౌరుడని చెప్పవలెనా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

చందాదారులకు — నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో విజ్ఞానవృద్ధికి సాధనము! గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11. | Thursday 29—10—1936 | No. 49

ప్రజాపక్ష విద్యామహాసభ

పూర్వ చరిత్రము

(ఒక విద్యాభిమాని)

రాబోవు వైనెల మధ్యభాగమున, హైదరాబాదునగరమున సమావేశము కాబోవుచున్న విద్యామహాసభ మూడవది. ఇంతకుపూర్వము రెండుమహాసభలు, మొదటిది ౧౩౪౦ ఫసలిలోను, రెండవది ౧౩౪౧ ఫసలిలోను సమావేశమైయుండెను కనుక ఈమూడవమహాసభ రెండవది జరిగిన అయిదుసంవత్సరముల తరువాత కూడుచున్నది.

౧౩౪౦ ఫసలికి పూర్వము విద్యా మహాసభ జరుగుచుండలేదేమాయనను ప్రశ్న సహజముగా ఎవరికైనను తోచవచ్చును. దానికి జవాబుజరుగుచునేయుండెనని చెప్పవలయును. అట్లయినచో ఇట్టిక్రొత్తమహాసభ యుత్పత్తికారణము తెలిసికొనవలయునను కుతూహలముండుట అప్రస్తుతము కాజాలదు.

యదార్థమేమనగా, మనరాష్ట్రమున విద్యామహాసభ, "ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు" అనుపేర (ఉర్దూభాషలోను దీని కాన్ఫరెన్సు అనియుండెను!) మొట్టమొదట, ౧౩౩౭, ౧౩౩౮ ఫసలిలో ఏర్పడినది. అప్పుడుదానికధ్యక్షుడు మననవాబ్ హైదర్నవాజ్ జంగ్ బహాదరుగారు. వారిపేరప్పుడు "మహమ్మద్ అక్బర్ నజరలీ హైదరీ"గారు వారియుద్యోగపదవి హోంసెక్రెటరీ. అనగా హోంమెంబరుసర్కారు అలీ, సరిష్తా అదాలతు, కొత్వాలీ, వ, ఉమూరె ఆమ్మా (Secretary to Government, Judicial Police, And General departments.)కనుక ఆకాలమునవారు విద్యాశాఖకుకూడ ప్రభుత్వ కార్యదర్శి. ఆమహాసభ మన బాగెఆమ్మాలోని టౌనుహాలులో జరిగియుండెను. అధ్యక్షునియుపన్యాసము గంభీరముగా నుండెను. దానిలో, మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిను మొదలగు రాష్ట్రములలో విద్యాభివృద్ధి హెచ్చుగానున్నదని అంకెలతోజూపి, మనరాష్ట్రమున విద్యావ్యాప్తి తక్కువగానున్నందులకు విచారముసూచించిరి.

అట్టిసభలే ప్రతిసంవత్సరము కొనసాగియునను అధ్యక్షుడు సమావేశముచుండెడివి. తుదిది, బహుశః ౧౩౩౯ ఫసలిలో జరిగినట్లు నాకుజ్ఞాపకము. వీనియన్నిటికిని సమానధర్మములు (Common features) చాలయుండెను. అధ్యక్షుడు గొప్ప ప్రభుత్వాధికారియైయుండును. ఆహ్వాన సంఘాధ్యక్షుడును ప్రభుత్వాధికారియే. సభలలో పాల్గొనుటకై జిల్లాలనుండి వచ్చువారికి ప్రభుత్వమువారినుండి సెలవు సౌకర్యములు, ప్రయాణములందు రైల్వే కర్చులు లభించుచుండును. తీర్మానములు ప్రతిపాదించువారును ఆమోదించువారును నాల్గింట మూడువంతులకు ప్రభుత్వాధికారులే, అంతేకాదు. విద్యాశాఖాధికారులు, ముఖ్యముగా, విద్యాశాఖ నాజము, నాయబునాజిము, సూబా సదరు మొహతమిములు, ప్రొఫెసరులు, ప్రధానోపాధ్యాయులు మొదలగువారే ఎక్కువగా చర్చలజరుపువారు. ఇట్లనుటచేత ఉద్యోగేతరులు బొత్తిగాఉండలేదని కాదు. దేశభక్త వామన నాయకు గారు, కీ.శే. పండిత కేశవరావుగారు, శ్రీకిషన్ బౌట్టీరుగారు, ఇట్లే ఇద్దరుముగ్గురు మహమ్మదీయ న్యాయవాదులు —అంతే. డెలిగేట్లువచ్చుట, విషయనిర్ణయసభ యనునదేర్పడుట బొత్తిగాలేదు. ఇకపాల్గొనవలసినవారెవరనగా "విద్యాభివృద్ధి సంఘము" అను దానికి అర్ధము సంవత్సరమునకు మూడునూరాయల చందాయిచ్చి సభ్యులుగానున్నవారే ఈ విద్యామహాసభలో పాల్గొనుట. పాల్గొనుటయన నెట్లు? కాన్ఫరెన్సుయొక్క కార్యనిర్వాహకసభ (ఇంతిజామీకమిటీ)యుండెడిది. దానిలో కాన్ఫరెన్సుయొక్క ప్రోగ్రాము సిద్ధపరచుచుండిరి. కార్యక్రమములో తీర్మానములు,ఉపన్యాసములు, పద్యపఠనము ఉండుచుండెను. సభ ఖురానులోని మహావాక్యముల పఠనతో ప్రారంభమగుచుండెను. దీని కార్యనిర్వాహకసభకు మౌల్వీఖుర్షీదలీ సా॥ (నాజమొదస్తానేముల్కీ) కార్యదర్శిగానుండుచుండిరి. కొద్దిలో మహాసభయొక్క విద్యామహాసభయను పేరు బరగుచుండెను. వీరికార్యదర్శిత్వ యధీనమున కొన్నివేల రూపాయల విద్యానిధియుండుచుండెను. దానిలోనుండి,యోగ్యులుగా గానవచ్చిన విద్యార్థులకు విద్యార్థివేతనము లిచ్చుచుండిరి. అట్టివిద్యార్థులు సంపాదనపరులైనపుడు ఆసొమ్ము అప్పుగాభావించి, ఆసంఘమున కిచ్చివేయవలయునని నియమముండెను. ఎవరెవరికి ఇట్టి విద్యార్థి వేతనము లియ్యబడుచుండెనో,ఎంతధనము వారివద్దనుండెనో బహిరంగముగా ప్రకటింపబడలేదు కనుక వివరములు చెప్పవీలులేదు. కాని మేమెరిగినంతలో శ్రీయుత బూర్గుల రామకృష్ణారావు బి.ఏ.ఎల్ ఎల్.బి.గారట్టి విద్యార్థివేతనమును పొందిరని. వారివలన తెలిసినది. కొత్తనూరూడ వీరిదానములు గుప్తదానములు.

అధ్యక్షులలో మొట్టమొదటివారట్లో అట్లే తుదికాన్ఫరెన్సు అధ్యక్షులుకూడ విద్యాశాఖకు ప్రభుత్వకార్యదర్శిగా నప్పుడుండినట్టియు ఇప్పటికిని ఉన్నట్టియు నవాబు మల్కదర్ జంగు బహాదరుగారు. వీరును తమ అధ్యక్షోపన్యాసమున ఇతరప్రాంతములలోని అధిక విద్యావ్యాప్తిని, మనరాజ్యములోని విద్యాభివృద్ధియొక్క కొరతను సూచించి కొంతవిచారమును వెలిబుచ్చియుండిరి. ఇట్టికాన్ఫరెన్సులు జరిగిన తర్వాత ౧౩౪౦ ఫసలీలో, ప్రజాపక్ష విద్యామహాసభ (తాలీమీకాన్ఫరెన్సు యమూమె పర్కార్ అలీ, (The Hyderabad People's Educational Conference) అనునది అస్తిత్వములోనికివచ్చినది. ఇందునకుకారణములు తెలిసికొనుట కొంతఇంపుగా నుండకమానదు.

పై కాన్ఫరెన్సులవలన నాక్రమింపబడిన ౧౩,౧౪ సంవత్సరముల కాలములో నగరములోని విద్యాధికులసంఖ్య హెచ్చినది. వారిలో కొంత ఆందోళనము ప్రారంభమైనది. ఆధునిక కాలపు కాన్ఫరెన్సులలో ప్రజాభిప్రాయమునకుండవలసిన ప్రాధాన్యత దీనిలో లేకపోవుటయు, కార్యనిర్వాహకులనువారు కొందరు కూర్చుండి నిర్ణయించిన తీర్మానములే, తు, చ, తప్పకుండ నంగీకరింపబడుచుండుటయు, విషయనిర్ణయసభవంటిది లేకుండుటవలన చర్చలకు అవకాశము లేకుండ బోవుటయు, సభలయందు చైతన్యము స్ఫురించకుండుటయు యువజనులకువారికి వింతగాదోచుచుండెను. పండిత కేశవరావుగారివంటి ప్రజాహితకార్య తత్పరులకు తీర్మానముల చర్చకుపెట్టుటకవకాశము నిరాకరింపబడసాగెను. "ఇక ప్రజాభిప్రాయ ప్రకటన కేమియాశ?"యని యనుకొనసాగిరి. ఒకవైపున ప్రజాభిప్రాయమునకు తావుదొరక ప్రభుత్వాధికారులు—ముఖ్యముగా విద్యాశాఖయొక్క గొప్పగొప్ప ఉద్యోగులు—కూర్చుండి తీర్మానములుచేసి ప్రకటించుటయు అదియే ప్రజాభిప్రాయమని వ్రాయబడుటయు, విషాదకరముగానున్నదని భావింపసాగిరి. సాధారణముగా కాన్ఫరెన్సులలో వరములనడుగువారు ప్రజలు;జవాబు చెప్పువారు ప్రభుత్వమువారు అట్టిసభలో అడుగువారే తాలీమాతు నాజముగారు, మొహతమముగారు అయినపక్షమున ప్రభుత్వ విద్యాశాఖపక్షమున జవాబుచెప్పువారెవ్వరగుదురని విద్యాశాఖపక్షమున జవాబుచెప్పనర్హులగు ప్రభుత్వ కార్యదర్శిగారే కాన్ఫరెన్సుకు అధ్యక్షులైయుండిన సందర్భములలో సభ్యులు మరీవిచిత్రముగా గానిపింపసాగెను. "పూజించువాడు పూజింపబడువాడు ఒకడేయగు అద్వైతసిద్ధాంత తత్త్వమునకును, అడుగువారు ఇచ్చువారు ఒకరేయగు ఈకాన్ఫరెన్సుతత్త్వమునకును సంపూర్ణసమత్వము అబ్బినది." అని కొందరు నవ్వుకొనుచుండిరి. ఈవిషయమున కొందరు విమర్శించి లేఖలుపత్రికలకు వ్రాసిరికాని ప్రభుత్వాధికారులకది కోపకారణ మగునేమోయని శంకించికాబోలు అవివెలువడలేదు!

ఇట్టిచర్యలు జరిగిజరిగి తుదకు స్పష్టముగా ప్రజాపక్ష విద్యామహాసభయను దానిని స్థాపించవలయుననియు, అట్లుధైర్యముగా స్థాపించినచో ప్రజాప్రాతినిధ్యములేని ప్రాత "ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు" అస్తమించుననియు నిశ్చయించి, ప్రజాహిత కార్యతత్పరుల విఖ్యాతిగాంచిన నగరవాసులగు పెద్దల ఆలోచనతో నీ ప్రజాపక్ష విద్యామహాసభ స్థాపించబడినది. ఏమిమాహాత్మ్యమోకాని అనుకొనినట్లే జరిగినది. ౧౩౪౦ ఫసలీలో ప్రథమప్రజాపక్ష విద్యా మహాసభ జరిగినతరువాత అంతకుపూర్వము సమావేశములుచేయుచున్న కాన్ఫరెన్సు ఆగిపోయినది. ఎందుకాగిపోయినదో ప్రకటించినట్లును జ్ఞాపకములేదు. ఇది ప్రజాపక్ష విద్యా మహాసభయొక్క ఉత్పత్తిచరిత్ర; దాని విజయ ప్రారంభము!

ఇక గతరెండుమహాసభల విశేషము లేవో ముందు వేరొకవ్యాసమున తెలిసికొందము.

అనర్ఘరాఘవము

౨౫౦ ఏండ్లనాటి కవియగు బిజ్జుల తిమ్మభూపాలునిచేత ప్రణీతము. మురారికృతికి తెనుగు. అత్యుత్తమకవిత. ఇప్పుడే వెలువడినది. దొరకుట దుర్లభము. మావద్ద ౩౦ ప్రతులు మాత్రమేకలవు. పుటలు ౩౫౦. వెల ౧—౨-౦ హాలీ లేక ౧ రూపాయి కల్దారు మాత్రమే. కావలసినవారు టప్పా ఖర్చులతోసహా ౧-౮-౦ హాలీలు మనియార్డరుద్వారా పంపి తెప్పించుకొనగలరు. ఈ అరుదైన గ్రంథమును గ్రంథాలయములవారు, కవులు, పండితులు, ముఖ్యముగా తెప్పించుకొనుట అవసరము.

గోలకొండ పత్రికాలయము

త్రూపుబజారు, హైదరాబాదు-దక్కన్

నేమాని భారతీరత్నాకరాంబ

బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థిని "నిర్మల" "భారతీ నక్షత్రమాల" యను పద్యకావ్యములను ప్రౌఢశైలిలో వ్రాసిన కవయిత్రి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. BalakrishnaReddy.